


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 270, పేజీలు - 09

మంగళవారం, జనవరి 9, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## బిల్కిస్ బానో కేసులో సుప్రీం సంచలన తీర్పు

**- గుజరాత్ ప్రభుత్వ ఉత్తర్వులు కొట్టివేత**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** బిల్కిస్ బానో కేసులో సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో దోషులగా తేలిన 11 మంది ఖైదీలకు 6లో

## టీఎస్పీఎస్సీ కేసులో సిట్ సంచలనం

**- లీకేజీ కేసులో మరిన్ని అరెస్టులు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ)లో అక్రమాలపై సిట్ దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ కేసుపై సిట్ అడిషనల్ కమిషనర్ రంగనాథ్ మాట్లాడారు. టీఎస్పీఎస్సీ కేసులో కొన్ని లింకులు మిస్సయ్యాయని తెలిపారు. ఈ వ్యవహారంలో ఎవరు ఏం చేశారు? ఎవరి పాత్ర ఎంత వరకు ఉంది? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం తమ దర్యాప్తు ఈ అంశాల చుట్టూ తిరుగుతోందని 6లో



# ప్రజాపాలన అమలుకు కీలక నిర్ణయం

**- కేబినెట్ సబ్ కమిటీ నియామకం**

- ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన కాంగ్రెస్
- ప్రజాపాలన హామీల అమలుకు చర్యలు చేపట్టిన రేవంత్ సర్కారు
- సబ్ కమిటీ చైర్మన్ గా భట్టి విక్రమార్క
- సబ్ కమిటీలో సభ్యులుగా శ్రీధర్ బాబు, పొన్నం, పొంగులేటి

**కాంగ్రెస్ హామీ ఇచ్చిన గ్యారెంటీల అమలు దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే ప్రజా పాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం ఇప్పుడు అమలు దిశగా కసరత్తు ప్రారంభించింది. దీని కోసం తాజాగా మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ నిర్ణయం తీసుకున్నారు. వందరోజుల్లోగా పథకాల అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇదే సమయంలో దరఖాస్తులకు ఆధార్, రేషన్ కార్డు అనుసంధానం చేయాలని నిర్ణయించింది.**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ప్రజాపాలన అమలు విషయంలో ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని నియమించింది. ఈ కేబినెట్ సబ్ కమిటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చైర్మన్ గా ఉండనున్నారు. ఈ కమిటీలో సభ్యులుగా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉండనున్నారు. ఈ మేరకు తెలంగాణ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ప్రజాపాలన దరఖాస్తులపై రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం (జనవరి 8) ఒక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు, అన్ని శాఖల ఉన్నతాధికారులు, ప్రజాపాలన నోడల్ ఆఫీసర్లు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు ఇచ్చారు. ప్రజా పాలన దరఖాస్తుల విషయంలో డేటా ఎంట్రీలో తప్పులు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డేటా ఎంట్రీకి ఈ నెల చివరి వరకు సమయం కావాలని అధికారులు కోరారు.

### రేషన్ తో లింక్

నిజమైన లబ్ధిదారులకు అభయహస్తం పథకాలు అందిస్తామన్నారు. ఎన్నికల హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉన్నామని మంత్రులు ప్రకటించారు. డిసెంబర్ 28 నుంచి ఈ నెల 6 వరకు ప్రజాపాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 1,24,85,383 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఐదు పథకాల కోసం 1,05,91,636 దరఖాస్తులు రాగా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై 19,92,747 దరఖాస్తులు వచ్చాయి. 16,392 పంచాయతీలు, 710 మున్సిపల్ వార్డుల్లో ప్రజాపాలన గ్రామసభలను 6లో

## దేశ ప్రజల భద్రత కోసమే కొత్త చట్టాలు

**- పోలీసులు ప్రపంచ స్థాయి శక్తిగా ఎదగాలన్న మోడీ**



**జైపూర్ (ప్రశ్న న్యూస్)** ప్రధానమంత్రి మోడీ డీజీపీ, ఐజీపీ ల సదస్సులో కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజల భద్రత కోసమే కొత్త చట్టాలను తీసుకొచ్చినట్లు వెల్లడించారు. జైపూర్‌లో నిర్వహించిన డీజీపీలు, ఐజీపీల సదస్సులో ప్రధాని మాట్లాడారు. పౌరులు, గౌరవం, న్యాయానికే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మహిళలు, బాలికల హక్కులు, రక్షణపై అవగాహన కల్పించడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. భారత నేర న్యాయవ్యవస్థలో మార్పులకు కొత్తగా తీసుకొచ్చిన మూడు చట్టాలే నిదర్శనమని ప్రధాని అన్నారు. ఐపీసీ, సీఆర్‌పీసీ, సాక్ష్యాధార చట్టాల స్థానంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ పేరుతో కొత్త చట్టాలను తీసుకొచ్చింది.

### పోలీసులు డేటాతోనే పని చేయాలి

పోలీసులు తమను తాము అత్యాధునిక, ప్రపంచ స్థాయి శక్తిగా మలచుకోవాలని ప్రధాని మోడీ ఆకాంక్షించారు. పోలీసులు లాఠీకి బదులుగా డేటాతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. 6లో

# గీత దాటితే వేటే

**- ఆ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై అనర్హత వేటు**

- ఏపీలో వేగంగా మారిపోతున్న రాజకీయ పరిణామాలు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో విప్ ధిక్కరించిన నలుగురు ఎమ్మెల్యేలు
- ఇటీవలే చంద్రబాబును కలిసిన ఎమ్మెల్సీ రామచంద్రయ్య



**ఏపీలో ఎన్నికలకు సమయం ఆసన్నమైంది. ఈ సమయంలో వైసీపీ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతుంది. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట్ల వైసీపీ ఇంచార్జ్ ల మార్పు పలువురు నేతలు టీడీపీ, జనసేన బాట పట్టటానికి కారణం అయ్యింది. ఏపీలో సీఎం జగన్ నిర్ణయంతో వైసీపీ నుండి ప్రత్యర్థి పార్టీలకు వలసలు పెరుగుతున్న క్రమంలో వైసీపీ గీత దాటుతున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై చర్యలకు సిద్ధమైంది.**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** పార్టీని ధిక్కరించిన వారిని ఉపేక్షించకూడదని వైసీపీ నిర్ణయించుకుంది. చర్యలు తీసుకోవడం లేదన్న కారణంగా ఫిరాయింపులు ఎక్కువ అవుతూండటంతో అనర్హతా వేటు వేస్తామని అందులో సందేహం లేదని సంకేతాలు పంపాలనుకుంటున్నారు. ఇందులో భాగంగా గతంలో పార్టీకి దూరం అయిన నలుగురు ఎమ్మెల్యేలు, ఇటీవల పార్టీకి గుడ్ బై చెప్పిన ఇద్దరు ఎమ్మెల్సీలపై అనర్హతా వేటు వేయాలని స్పీకర్, మండలి చైర్మన్‌లకు 6లో

## రాష్ట్రంలో కొత్త సంస్కృతికి లేపిన సీఎం రేవంత్

- 2లో

## అల్లం.. నువ్వు అవసరమా.?

- 8లో

## పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలే లక్ష్యం

**- మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులకు పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని నేతలకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కంటే ఎక్కువ ఓట్లు సాధించేలా కృషి చేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. 17లో 12కు తగ్గకుండా ఎంపీ స్థానాలు గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

### 26 తర్వాత జిల్లాల పర్యటనకు శ్రీకారం

జిల్లాల వారీగా ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్ నగర్, హైదరాబాద్ నేతలతో సమావేశం నిర్వహించారు. %వీజ=ం=ణ%లో ఐదు జిల్లాల ఇంచార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ నెల 26 తర్వాత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టాలని రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి తొలి సభ నిర్వహించేందుకు 6లో

## 35 శాతం ఓట్లు 10 లోక్‌సభ సీట్లు

**- తెలంగాణలో టార్గెట్ డిసైడ్ చేసుకున్న బీజేపీ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెల్చుకోవాలని బీజేపీ తీవ్ర ప్రయత్నం చేస్తోంది. ఇందు కోసం లక్ష్యాన్ని డిసైడ్ చేసుకుంది. రాష్ట్రంలో 10 ఎంపీ సీట్లు, 35 శాతం ఓటు బ్యాంకు సాధించడమే 6లో

# బీఆర్ఎస్‌లో ఏం జరుగుతుంది.?

- కేసీఆర్, కేటీఆర్, కవిత అడుగులు పార్లమెంట్ వైపేనా.?
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిని పార్లమెంట్ ఎన్నికలపై పడకుండా జాగ్రత్తలు
- జాతీయ రాజకీయాలు దేవుడెరుగు కాని రాష్ట్రంలో ప్రశ్నార్థకంగా మారున పార్టీ పరిస్థితి
- కేసీఆర్ ఇంట్లో ఎన్నికల చిచ్చు
- పార్టీని పట్టించుకోని గులాబి భాస్. అన్ని తానై చక్రంతిప్పన కేటీఆర్
- పార్లమెంట్ ఎన్నికల ముందు లీకుల పర్వం




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ముచ్చటగా మూడోసారి గెలిచి జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని కలలు కని పార్టీ పేరునే మర్చుకుంది. పదేళ్ల తెలంగాణలో అధికారంలో ఉండి కుటుంబ పాలన, అహంకార పూరిత ధోరణి, నియంతృత్వ పోకడలతో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని గద్దె దింపారు. దీంతో పదేళ్ల పాటు ఓటమంటు ఎరగని పార్టీకి తాజా ఓటమి మింగుడు పడడం లేదు. ప్రధానంగా పార్టీ పరిస్థితి ఏంటో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొంది. జాతీయ రాజకీయాలు పక్కన పెడితే, తెలంగాణలో ఆ పార్టీ ఉనికే ప్రశ్నార్థకమయ్యే 6లో

## వైపీసీ పాలనలో విచ్చలవిడిగా గంజాయి

**- డ్రగ్స్ రహిత ఏపీ కోసం నారా లోకేశ్ పిలుపు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీ హయాంలో రాష్ట్రంలో గంజాయి వాడకం విచ్చలవిడిగా పెరిగిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. సర్కారు పాపాలు పాఠశాల విద్యార్థుల పాలిట శాపాలుగా మారాయని అన్నారు. పాఠశాలల్లో గంజాయి, మద్యం, అసాంఘిక కార్యకలాపాలు పెరిగాయని ఆరోపించారు. విద్యార్థి దశలోనే పిల్లల బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 'ప్రజలారా కలిసి రండి మహమ్మారిపై యుద్ధం చేద్దాం' అని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు.

### ఆయన ఏమన్నారంటే.?

'వైసీపీ పాలనలో బడి, గుడిలోకి గంజాయి వచ్చేసింది. విద్యార్థులు మద్యం మత్తులో బడికొస్తున్నారు. సీఎం జగన్ ఇంటి ఎదురుగా గంజాయికి బానిసైన పిల్లాడి తల్లి ఆవేదన వ్యక్తం చేస్తే పోలీసులు బలవంతంగా నోరు మూయించారు. సీఎం ఇంటి సమీపంలో డ్రగ్స్ మత్తులో గ్యాంగ్ 6లో

## కళ్యాణ లక్ష్మీచెక్కులు పంపిణీ చేసిన బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామరం మండలం,తుర్కపల్లి,రాజపేట యదగిరిగుట్ట మండలాల్లో కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.బొమ్మలరామరం మండలంలో 40 చెక్కులు,తుర్కపల్లి మండలంలో 37,రాజపేట మండలంలో 22,యదగిరిగుట్ట మండలం 54 చెక్కులను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ భరత్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సలీం ఎంపీపీ శ్రీశైలం జెడ్పిటిసి అనురాధ మున్సిపల్ చైర్మన్ సుధా కాటబత్తిని ఆంజనేయులు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బిక్షపతి మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజు గౌడ్ కాంగ్రెస్ నాయకులు బిట్టు కిషోర్ ముత్యాలు ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఎమ్మెల్యేగా సేవ చేయడం అదృష్టం-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య

**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి అభినందనలు తెలిపిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** పాలకుర్తి నియోజవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆహ్వానం మేరకు తొర్రూరు మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కలిసి అభినందనలు తెలిపారు.మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండలం,గర్తుర్ గ్రామంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న స్కిల్ డెవలప్మెంట్,అనాధ పిల్లల,వృద్ధఆశ్రమ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం అనంతరం వారి స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపారు.వీరి వెంట యాదగిరిగుట్ట ఎంపీపీ శ్రీశైలం,ఆలేరు ఎంపీపీ అశోక్, బ్లాక్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసారపు యాదగిరి గౌడ్,యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కానుక బాలరాజ్ గౌడ్,రాజపేట మండల అధ్యక్షుడు నమిలే మహేందర్ గౌడ్,ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు బూడిద మధు తదితరులు ఉన్నారు.

## మెదక్ నియోజక వర్గ అభివృద్ధికై నిధులు కేటాయించండి

**- సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** మెదక్ నియోజక వర్గ అభివృద్ధికై ప్రత్యేక నిధులు కేటాయించాలని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మెదక్ శాసన సభ్యులు డా. మైనంపల్లి రోహిత్ మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ ముఖ్యమంత్రి తో మాట్లాడుతూ నియోజక వర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నియోజక వర్గ అభివృద్ధికై నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ నియోజక వర్గ అభివృద్ధి కొరకై త్వరలోనే నిధులను కేటాయిస్తానని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామినిచ్చారు.

## చెత్త సేకరణ కార్మికులకు న్యాయం చేయండి

**- డంపింగ్‌యార్డు కూడా తరలించాలని ప్రజావాణిలో సీపీఐ ఫిర్యాదు**




**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని డంపింగ్ యార్డు తరలించాలని, చెత్త సేకరణ బండి కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై సోమవారం ప్రజావాణిలో మేడ్చల్%--%మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కి సీపీఐ నియోజకవర్గ సమితి అధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. అనంతరం సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డంపింగ్ యార్డు తరలించడంపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ఆ డంపింగ్ యార్డు కారణంగా చుట్టుపక్కల నివసించే ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని పలుమార్లు హెచ్చరించినా అధికారులు దృష్టి సారించడం లేదన్నారు. వెంటనే డంపింగ్ యార్డును తరలించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చెత్త సేకరణ బండి కార్మికులను కొంత మంది దళారులు బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని చెత్త బండి కార్మికులు తమ దృష్టికి తీసుకువచ్చారని, ఇది ఒక పెద్ద దందాగా మారిందని, గతంలో గ్రామపంచాయితీగా ఉన్నపుడు ఇలాంటి ఇబ్బందులు వుండేవి కాదని, ప్రభుత్వమే చెత్త సేకరించి ట్రాక్టర్లతో తరలించే వారని శ్రీనివాస్ వివరించారు. ఇప్పుడు కూడా ప్రభుత్వమే చెత్త సేకరించి తరలించాలని డిమాండ్ చేశారు. దాని వల్ల ఇటు ప్రజలకు అటు చెత్త బండి కార్మికులకు న్యాయం జరుగుతుందని, చెత్త బండి కార్మికులకు ఎల్లపుడూ సీపీఐ పార్టీ అండగా వుంటుందని, ఎవరైనా దళారులు కార్మికులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తే పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టించి జైలు పాలు చేస్తామని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమా మహేష్, సీపీఐ సమితి సభ్యులు హరినాథ్ రావు, ప్రభాకర్, ఇమ్మమ్ బాయ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కొత్త సంస్కృతికి లేపిన సీఎం రేవంత్

- రేవంతన్నగా గుండెల్లో పెట్టుకున్న ప్రజల హృదయంలో శాశ్వతంగా గుర్తుండేల పనిచేస్తా
- ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- మంత్రులు,అధికారుల సమిష్టి నిర్ణయాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తాము
- ప్రభుత్వ ఏర్పాటైన నెల రోజుల్లోనే ఉపముఖ్యమంత్రి తో కలిసి ప్రధానమంత్రి మోడీని కలిసి రాష్ట్ర స్థితిగతులపై చర్చ
- వెంటనే మంత్రులతో కలిసి కేంద్ర మంత్రులతో పలు అంశాలపై చర్చించిన రేవంత్
- నెలరోజుల పాలనపై ప్రజలలో పూర్తి సంతృప్తి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో గడీల పాలన పోయి ప్రజా పాలన ప్రారంభమై ప్రజల మాటకు విలువనిచ్చే ప్రభుత్వం వచ్చింది. ప్రజల సలహాలు, సూచనలతో సమస్యలను పరిష్కరిస్తు సమష్టిగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం ఇవీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన ప్రమాణస్వీకారం రోజు చెప్పిన మాటలు. చెప్పినట్లుగానే తెలంగాణ పాలనలో మార్పులు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీని సరిగ్గా(జనవరి 7 నాటికి) నెల రోజులు. నెల రోజుల పాలనలోనే ప్రజలకు సంతృప్తికరమైన పాలనా విధానం కనిపించింది. ప్రమాణ స్వీకారం రోజే ప్రగతి భవన్ గేట్లు బద్ధలు కొట్టి మహాత్మా జ్యోతిభా పూలే ప్రజాభవన్‌గా పేరు మార్చడం, యావత్ తెలంగాణ సమాజం స్వాగతించింది. ఇందులో ఓడిపోయిన బీఆర్ఎస్ నేతలు ఉన్నారు. ఇక, కొలువు దీరిన రెండు రోజులకే ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలలో రెండు హామీల అమలుకు శ్రీకారం చుట్టింది. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతు ఉత్తర్వులు జారీ చేశారు. ఇక మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతించారు. ఇక వారంలోనే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారు. ఇందులో రాష్ట్రంలో ఇప్పటి వరకు నెలకొన్న పరిస్థితులపై స్వేత పత్రాలు విడుదల చేశారు. ఆర్థిక పరిస్థితి, విద్యుత్ అంశాలను కీలకంగా తీసుకున్న ప్రభుత్వం ఈ రెండింటిపై ప్రత్యేక దృష్టిసారించింది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో సభ ముందు పెట్టారు. ఇందులో అప్పులు ప్రధానంగా మారాయి. ఇక విద్యుత్ సంస్థలను కేసీఆర్ సర్కార్ ఎలా దివాలా తీయించింది ఎన్నికోట్లు అప్పులు చేసింది. ఎన్ని కోట్లు బకాయిలు ఉంది అని వివరించింది. తద్వారా పారదర్శక పాలనకు శ్రీకారం చుట్టారు సీఎం రేవంత్‌రెడ్డి.

### మంత్రులతో కలిసి సమష్టిగా నిర్ణయాలు..

ఇదిలా ఉండగా ప్రభుత్వ పరంగా ఏ నిర్ణయం తీసుకున్నా సీఎం రేవంత్, మంత్రులు కలిసి చర్చించి తర్వాత నిర్ణయానికి వస్తున్నారు. ఈ క్రమంలోనే డిసెంబర్ 28 నుంచి ప్రజాపాలనకు శ్రీకారం చుట్టారు. ఇందుకు అంతా సమావేశమై చర్చించి విధి విధానాలకు ఆమోదం తెలిపారు. ఇక ఎన్నికల ముందు కుంగిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించి వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకు సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రివర్గ సహచరులను తీసుకుని మేడిగడ్డకు వెళ్లారు. ప్రాజెక్టును సందర్శించి అక్కడే ప్రాజెక్టు తాజా పరిస్థితిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయించారు. దీంతో ప్రాజెక్టుపై ఉన్న అపోహలు, అనుమానాలు నివృత్తి చేశారు.

### ఉప ముఖ్యమంత్రితో కలిసి ప్రధాని వద్దకు..

ఇక తెలంగాణలో మరో కొత్త సంప్రదాయానికి రేవంత్ శ్రీకారం చుట్టారు. గతం సీఎం కేసీఆర్ ప్రధాన మంత్రి వద్దకు వెళ్లడానికే వెనుకాడారు. ఆయనకు ముఖం చూపించ లేకపోయారు. రేవంత్‌రెడ్డి మాత్రం తాను సీఎం అయిన నెల రోజుల్లోనే ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీని కలిశారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టులు, విభజన హామీలపై చర్చించారు. ఇక్కడ చెప్పుకోవాల్సిన మరో విశేషం ఏమిటంటే రేవంత్ ఒక్కరే ఢిల్లీ వెళ్లకుండా తన వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కూడా తీసుకెళ్లారు. గతంలో కేసీఆర్ పదేళ్లలో ఒక్క రోజు కూడా ఉప ముఖ్యమంత్రులను తీసుకెళ్లిన దాఖలాలు లేవు.

### మంత్రులతో కలిసి మళ్లీ ఢిల్లీ..

తాజాగా రెండోసారి ఢిల్లీకి వెళ్లిన రేవంత్ ఈసారి మంత్రులు, అధికారులను తీసుకెళ్లారు. ఈసారి హెూం మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు యూపీఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కలిశారు. ప్రాజెక్టులకు జాతీయ హెూదా, పెండింగ్ నిధుల మంజూరు, టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళణ తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్రానికి ఐపీఎస్‌లు కావాలని అమిత్‌షాను కోరారు. రక్షణ మంత్రి రాజనాథ్‌సింగ్‌ను కలిసి కంటోన్మెంట్ భూములపై చర్చించారు. సైనిక్ స్కూల్ మంజూరు చేయాలని కోరారు.

### పారిశ్రామిక వేత్తలతో సమావేశం..

రాష్ట్రానికి వచ్చే పారిశ్రామిక వేత్తలతో కూడా రేవంత్‌రెడ్డి ఒక్కరే సమావేశం కావడం లేదు. ఈ సమావేశానికి కూడా మంత్రులను పిలుస్తున్నారు. ఇటీవల ఫాక్స్‌కాన్ ప్రతినిధితో పాటు సీఐఐ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. పారిశ్రామికాభివృద్ధికి, పెట్టుబడులకు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు.

### 'సీతారామ'పై సమీక్ష

తాజాగా ఆదివారం సీతారామ ప్రాజెక్టుపైనా మంత్రులతో సమీక్ష నిర్వహించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 1.60 లక్షల ఎకరాలకు సాగునీరందుతుందని, ఇందుకు రూ.70 కోట్లు ఖర్చవుతాయని లెక్కలు వేశారు. ఈ సమీక్షలో మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నీటిపారుదల శాఖ ఈ ఎన్ సీ మురళీధర్ తదితరుల పాల్గొన్నారు. ఇలా పాలనతో సమిష్టితత్వం ప్రదర్శిస్తున్న రేవంత్ రెడ్డి నెల రోజుల పాలన ప్రజలను సంతృప్తి పర్చిందని చెప్పవచ్చు.

### నెల రోజుల పాలనపై రేవంత్ సంతృప్తి..

ఇదిలా ఉండగా నెల రోజుల పాలనపై రేవంత్ తన అభిప్రాయాన్ని ప్రజలతో పంచుకున్నారు. రేవంతన్నగా నన్ను గుండెల్లో పెట్టుకున్న తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా ఇక ముందు కూడా నా బాధ్యత నిర్వర్తిస్తాను అని పేర్కొన్నారు. సంకెళ్లను తెంచి, స్వేచ్ఛను పంచి జనం ఆకాంక్షలను నిజం చేస్తు సాగిన ఈ నెల రోజుల ప్రస్థానం సంతృప్తినిచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. సేవకులమే తప్ప పాలకులం కాదన్న మాట నిలబెట్టుకుంటు, పాలనను ప్రజలకు చేరువ చేస్తు, అన్నగా నేనున్నానని రేవంత్ భరోసా ఇచ్చారు. నెల రోజుల ప్రయాణం కొత్త అనుభూతిని ఇచ్చిందని తెలిపారు. మన ఆడబిడ్డల ముఖాల్లో ఆనందాలు చూస్తు, రైతుకు భరోసా ఇస్తు సాగిన నెల రోజుల నడక ఉజ్వల భవిత వైపునకు అడుగులు వేస్తోందన్నారు. పెట్టుబడులకు కట్టుబడి ఉన్నామంటు పారిశ్రామిక వృద్ధికి పెద్దపీట వేస్తు నగరాల అభివృద్ధికి నగిషీలు చెక్కుతు, మత్తులేని చైతన్యం తెలంగాణ కోసం గట్టి పట్టుదలతో ఈ నెల రోజుల పాలన బాధ్యతగా సాగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# రూ. 25 వేల కోట్ల ప్రభుత్వ భూముల కబ్జాలపై విచారణ జరపాలి

**- కుత్బుల్లాపూర్‌లో భారీగా ప్రభుత్వ యూట్యూబ్ భూముల కుంభకోణం**

**- ప్రజావాణిలో మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్ ఫిర్యాదు**



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 1250 ఎకరాల్లో రూ. 25 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాలకు గురై అక్రమ నిర్మాణాలు వెలిశాయని ఈ విషయపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై, ప్రజా ప్రతినిధులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నాయకులు కూన శ్రీశైలంగౌడ్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, నిజాంపేట్ అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో కూన శ్రీశైలంగౌడ్ ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. అనంతరం శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకుల ప్రోద్బలంతో కబ్జాదారులు యదేచ్చగా గాజులరామారం, సూరారం, నిజాంపేట్, దుండిగల్, పేట్ బషీరాబాద్ (సర్వేనెంబర్లు 307, 342, 329, 49, 25/1, 100) నందు దాదాపు 540 ఎకరాలు, రూ. 10వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాలు చేసి ప్లాట్లుగా విభజించి అమ్ముకున్నారని, మరోపక్క పినిక్స్ వంటి బడా కంపెనీలు భారీ నిర్మాణాలు, అపార్ట్మెంట్లు నిర్మిస్తున్నారని, దుండిగల్ సర్వేనెంబర్ 170, బౌరంపేట్ నందు సర్వేనెంబర్ 166 నందు వందల ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవడమే కాకుండా గత కలెక్టర్ హరీష్, ఎమ్మార్వో భూపాల్ ఆధ్వర్యంలో 103 ఎన్ఓసీలు ఏ విధంగా ఇచ్చారని ప్రశ్నించారు. వీటి విలువ రూ. 1000 కోట్లు ఉంటుందని, నిజాంపేట్ కార్పొరేషన్లో సర్వేనెంబర్ 346 నందు 6 ఎకరాలు, అదేవిధంగా సర్వే నెంబర్ 191, 334, 141, 142, 143, 490 నందు వందల కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములు కబ్జాకు గురైన ప్రత్యక్షంగా పరోక్షంగా కబ్జాదారులకి సహకరించిన కుత్బుల్లాపూర్, దుండిగల్, నిజాంపేట్ ఎమ్మార్వోలు, పరోక్షంగా సహకరించిన మున్సిపల్ అధికారులు, ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు కరెంటు స్తంభాలు, వైర్లు, కరెంటు మీటర్లు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఇలాంటి పూర్తి అంశాలపై విచారణ జరిపి ప్రభుత్వ భూముల కబ్జాలకు కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా కబ్జాలకు పాల్పడిన వారిపై నావమాత్రపు కేసులు నమోదుపై సమీక్షించి పీడీ యాక్ట్ నమోదు చేయాలని, అదే విధంగా 1250 ఎకరాల రూ. 25 వేల కోట్ల ప్రభుత్వ భూమిని చెరబట్టిన దానిలో పాత్రధారులైన బిఆర్ఎస్ ఎమ్మెల్యే /ఎమ్మెల్సీ/ కార్పొరేటర్లు ఇతర నాయకుల పాత్రలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్‌లో రూ. 25 వేల కోట్ల విలువైన 1250 ఎకరాల ప్రభుత్వ భూమల కబ్జాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, విచారణ జరిపి దోషులపై, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను కాపాడి, ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, నిజాంపేట్ ప్రధాన కార్యదర్శి బిక్షపతి, సెక్రటరీ అరుణ్ రావు, స్పోక్స్ పర్సన్ కౌశిక్ నాయుడు, ట్రేడర్ సీల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, ఓబీసీ ప్రధాన కార్యదర్శి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో కాలుతున్న మహిళ మృతదేహం లభ్యం

**రంగారెడ్డి (ప్రశ్న న్యూస్)** రంగారెడ్డి జిల్లా బాకారం గ్రామ రెవెన్యూ లోని డ్రీమ్ వ్యాలీ రిసార్ట్ పక్కన గుర్తుతెలియని మహిళ మృతదేహం సోమవారం కలకలం రేపింది. కాగా మహిళ మృతదేహం మంటల్లో కాలుతున్నట్లుగా స్థానికులు గుర్తించారు. వారు వెంటనే మొయినాబాద్ పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. కాలుతున్న మృతదేహాన్ని ఆర్పి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహం పక్కన సగం కాలిన ఫోన్ ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఆమె హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. అయితే ఆ మహిళను ఎక్కడో హత్య చేసి ఇక్కడకు తీసుకొచ్చి తగులబెట్టారా లేక ఇక్కడే హత్య చేసి మృతదేహన్ని కల్చారా అనే వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది. ఆధారాల కోసం క్లూస్ టీమ్‌ని రంగంలోకి దింపారు. చుట్టూ పక్కల ఉన్న వారిని పోలీసులు విచారిస్తున్నారు. ఆధారాల కోసం ఆ ఏరియాలోని సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. రాజేంద్ర నగర్ అడిషనల్ డీసీపీ సాధన రేష్మి పెరుమాళ్ ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## కేహెచ్ఆర్, కేఎస్సార్‌లకు నర్సింగ్‌రావు శుభాకాంక్షలు





కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిలను వారి కార్యాలయాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లమల్ల నర్సింగ్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేహెచ్ఆర్, కేఎస్సార్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించి నర్సింగ్‌రావు ఇరువురికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నర్సింగ్‌రావు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లుగా ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తుందని, ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, రాష్ట్ర ప్రజల పూర్తి విశ్వాసాన్ని చూరగొనేలా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని నర్సింగ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు ఓబులేష్, రాము, సుధాకర్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉద్యోగ కుటుంబాలకు ఇన్ కమ్ సర్టిఫికెట్ల జారీ

**- దళిత బంధు పతకంలో ఎంపిక**

**- అర్బన్ తహసిల్దార్ పై చర్యలు చేపట్టండి**

**- ప్రజావాణిలో ఓ యువకుడి ఫిర్యాదు**



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ కుటుంబంలో ఆదాయ ధ్రువీకరణ పత్రం జారికాదని దళితబందు పతకంలో లబ్ధికై ఆదాయ ధ్రువీకరణ పత్రం పొంది లబ్ది పొందిన వ్యక్తి పై, జారీచేసిన తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో రమేష్ అనే యువకుడు ఫిర్యాదు చేశారు. సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో జరుగుతున్న ప్రజావాణికి వెళ్లిన బిజెపి ఎస్సి సెల్ సెక్రటరీ దుబ్బున రమేష్ కలెక్టరు కు ఫిర్యాదు చేశారు. దళిత బంధు పతకం లో అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ఆదాయ ధ్రువీకరణ ప్రమాణికమని ప్రభుత్వ ఉద్యోగ కుటుంబంలో ఆదాయ ధ్రువీకరణ పత్రం జారికాదని పేర్కొన్నారు. కానీ జగిత్యాల కు చెందిన ఒక వ్యక్తి తన భార్య ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తుండగా అర్బన్ తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆదాయ ధ్రువీకరణ పత్రం పొంది 2022దళితబందు లో ఎంపికై 10 లక్షలు పొందారని పేర్కొన్నారు. ఈ లబ్ధిదారునిపై చర్యలు తీసుకోవాలని ఆదాయ ధ్రువీకరణ పత్రం జారీచేసిన అప్పటి తహసీల్దార్ పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని రమేష్ కోరారు. అలాగే ఇలాంటి వారిని జిల్లా వ్యాప్తంగా గుర్తించాలని వారిపై చర్యలు తీసుకోవాలని రమేష్ కలెక్టర్ ను కోరారు.

## ఎమ్మెల్యే గద్దెతో భేటీ అయిన కేశినేని శ్వేత

**విజయవాడ** తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తో కార్పోరేటర్ కేశినేని శ్వేత భేటీ అయ్యారు. విజయవాడ 11 వ డివిజన్ టీడీపీ కార్పొరేటర్ గా శ్వేత వున్నారు.ఆమె తన పదవికి రాజీనామా చేసి ఆ తర్వాత టీడీపీకి రాజీనామా చేసారు.

ఎంపీ కేశినేని నాని వ్యవహారంలో ముందుగా ఆయన కుమార్తె శ్వేత. రాజీనామా చేసారు. గత మున్సిపల్ ఎన్నికల్లో శ్వేత కు మేయర్ పదవి విషయంలో కేశినేని నాని అసంతృప్తి మొదలయింది. టీడీపీ గెలిస్తే శ్వేత కు మేయర్ పదవి ఇవ్వాలని ఎంపీ నాని పట్టుబట్టారు. శ్వేత కు మేయర్ పదవి ఇవ్వొద్దని మరో వర్గం వ్యతిరేకించింది. అప్పటినుంచి ఎంపీ నాని.అధిష్టానం,వ్యతిరేక వర్గంపై విమర్శలు మొదలు పెట్టారు. అయన రెండు రోజుల క్రితం తాను రాజీనామా చేస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే.

## అరసవల్లిలో సామూహిక సూర్య నమస్కారాలు

**శ్రీకాకుళం** ప్రజల్లో సూర్య నమస్కారాలు, యోగాసనాల పై చైతన్యం కల్పించేందుకు సోమవారం శ్రీకాకుళం జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో మహిళలు సూర్య నమస్కారాలు యోగాసనాలు చేశారు.కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మానసిక ఒత్తిడిని తొల గించడానికి సూర్య నమస్కారాలు, ఆసనాలు దోహదపడతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు .సూర్య నమస్కారాలు చేస్తే రోగాలు దరిచేరవని యోగా శిక్షకులు అభిప్రాయ పడ్డారు.మహిళలు యోగాసనాలు చేయడంతో ఎన్నో శారీరక సమస్యలు దూరమవుతాయని అన్నారు..

## టిఫిన్ సెంటర్‌లో అగ్ని ప్రమాదం

**హైదరాబాద్** హైదరాబాద్లోని సంతోష్ నగర్ డివిషన్ ఓల్డ్ సంతోష్ నగర్ కాలనీలో శ్రీ రాఘవేంద్ర ఉడిపి టిఫిన్ సెంటర్ లో స్వల్ప అగ్నిప్రమాదం జరిగింది. టిఫిన్ సెంటర్లోని కిచెన్ విభాగంలోలో స్వల్ప అగ్ని ప్రమాదం జరగడంతో హోటల్ యాజమాన్యం ఫైర్ డిపార్ట్మెంట్ వారికి ఫోన్ చేయగా సకలంలో ఫై డిపార్ట్మెంట్ వారు చేరుకొని మంటలు ఆర్పి పెద్ద ప్రమాదాన్ని కాకుండా చూశారు. ఈ ప్రమాదంలో ఏలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగలేదని వారు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి 30 రోజులు

**- ఓయూ సంబరాలు**

**హైదరాబాద్** ప్రజా పాలనకు కేసిఆర్ పాలనకు చాలా తేడా ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ముప్పై రోజులు అయిన సందర్భంగా చనగాని దయాకర్ అధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద కేక్ కట్ చేసి విద్యార్థులు,నిరుద్యోగులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రటరీ బాలలక్ష్మి, ఎన్ ఎస్ యూ ఐ విద్యార్థి నాయకుడు మేడ శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజాపాలన 30 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులకు ఎమ్మెల్యేలకు ఓయూ ఆర్ట్స్ కళాశాల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఒక స్వేచ్ఛా,సమానత్వం,స్వయంపాలన ఒక కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అనేది ఈ ముప్పై రోజుల్లోనే నిరూపించుకున్నారు.ఈ ముప్పై రోజుల్లోనే అనేక సంస్కరణలు జరిగాయి,గత ప్రభుత్వం పోరాడే హక్కును కాలరాసింది.ఈ ముప్పై రోజులు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ముఖ్యమంత్రి,మంత్రులు అహర్నిశలు కృషి చేస్తున్నారు.ఇంకా ముందు ముందు కాంగ్రెస్ పార్టీ సుపరిపాలన కొనసాగిస్తుంది అని దయాకర్ తెలిపారు.

# నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో విజయావకాశాలు బీఆర్ఎస్‌కే ఎక్కువ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 2023 అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సరళి పరిశీలిస్తే నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్నాయన్నారు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తెలంగాణ భవన్ లో నిజామాబాద్ లోక్‌సభ స్థానం సన్నాహక సమావేశంలో మాట్లాడిన కేటీఆర్... కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి విజయం సాధించిందని విమర్శించారు. ఇప్పుడు వాటి అమలు చేయలేక సాకులు వెతుకుతోందన్నారు.

**- గెలుపు మనదే కానీ**

నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సరళి పరిశీలిస్తే బిఆర్ఎస్ పార్టీ ఓట్ల వారిగా నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో మొదటి స్థానంలో ఉందన్నారు కేటీఆర్. కాంగ్రెస్, బీజేపీ కన్నా బీఆర్ఎస్ ముందు వరుసలో ఉందని తెలిపారు. అయితే రాజకీయ పరిణామాలు చూస్తే లోక్‌శభ ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.

**- బీఆర్ఎస్‌కు ఓటమి కొత్తకాదు**

అసెంబ్లీ ఫలితాలతో సంబంధం లేకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాల ప్రాతినిధ్యం కోసం గట్టిగా కష్టపడాలన్నారు కేటీఆర్. రానున్న ఎన్నికల్లో కొట్లాడితే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. భారత రాష్ట్ర సమితికి ఎన్నికల్లో గెలుపు ఓటములు కొత్త కాదని వివరించారు.

**- కాంగ్రెస్ ఇచ్చినవి 420 హామీలు**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవడానికి అడ్డగోలుగా ఇచ్చిన హామీల సంఖ్య 6 గ్యారంటీలు కాదని 420 హామీలని విమర్శించారు కేటీఆర్. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పలు హామీలపైన మాట దాటేస్తోందని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా నిరుద్యోగ భృతి ఇవ్వలేమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. అప్పులు, శ్వేత పత్రాల పేరుతో తప్పించుకునే డ్రామాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- సంక్షేమ పథకాలు ఆపేస్తున్నారు**

పేద ప్రజల కోసం ఉద్దేశించిన అనే సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు కేటీఆర్. ఇప్పటికే నియోజకవర్గానికి 3,000 మందికి ఇచ్చిన గృహ లక్ష్మి లబ్ధిదారుల ప్రయోజనాలను పట్టించుకోకుండా ఆ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని ప్రకటించిందని తెలిపారు. దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక పూర్తైన తర్వాత దానిపైన స్పందించడం లేదని వెల్లడించారు. దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి ఇలా ఇతర సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేస్తే ఆయా లబ్ధిదారులతో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. పేదలు, దళితులు, బీసీల ప్రయోజనాలకు దెబ్బకొట్టేలా కుట్ర చేస్తే ఊరుకోబోమన్నారు.

**- రైతు బంధు వేయకుండా మభ్యపెడుతున్నారు**

తమ ప్రభుత్వ హయాంలో ప్రతిరోజు ఎంతమంది రైతులకు డబ్బులు వారి ఖాతాల్లో వేశామో ప్రజలకి అధికారికంగా వివరించే వాళ్లమని తెలిపారు కేటీఆర్. కానీ రైతుబంధు డబ్బులు వేయకుండా, కాంగ్రెస్ ఇప్పుడు మభ్య పెట్టే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు.

**- క్యూలైన్‌లో జనాలు నిలబెడుతున్నారు**

ఈ సంక్షేమ తెలంగాణలో ప్రభుత్వ పథకానికి ప్రజలను లైన్లలో నిలబెట్టి అందించిందో ప్రజలు ఆలోచించాలన్నారు కేటీఆర్. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఇబ్బంది పెట్టేలా లైన్లో నిలబెట్టే దుస్థితికి కాంగ్రెస్ తీసుకువచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అస్తవ్యస్త పనితీరును, పరిపాలనను ఎప్పటికప్పుడు ఎండగట్టేలా పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు.

**- ఢిల్లీలో గులాబీ జెండా ఉండాలి**

ఎన్నికల్లో పార్టీ పని తీరుపరంగా కూడా కొన్ని మార్పు చేర్పులు అవసరం అన్నారు కేటీఆర్. పార్టీ కార్యకర్తగా ఆకాంక్షలకు అనుగుణంగా కచ్చితంగా మార్చుకుంటామని తెలిపారు. తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసం ఢిల్లీలో గులాబీ జెండా ప్రాతినిధ్యం ఉండాల్సిందేనన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది గతంలో ఆయన ఇప్పుడైనా భవిష్యత్తులో అయినా భారత రాష్ట్ర సమితి మాత్రమే అన్నారు.

# ఒరిజినల్ ఐడీ కంపల్సరీ

**- మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై ఆర్టీసీ కీలక ప్రకటన**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తోంది. ఉచిత బస్సు ప్రయాణం చేయాలనుకుంటే మహిళలు గుర్తింపు కార్డు చూపించారు. అయితే చాలా మంది జిరాక్స్ లు చూపిస్తున్నారు. దీనిపై టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తాజాగా పలు సూచనలు చేశారు. జిరాక్స్ కాపీలు కాకుండా ఒరిజినల్ గుర్తింపు పత్రాలు చూపించాలని స్పష్టం చేశారు. ఒరిజినల్ గుర్తింపు కార్డులను చూపించాలని పదేపదే చెబుతున్నప్పటికీ కొంతమంది తమ స్మార్ట్ ఫోన్‌ల ఫొటోకాపీలు, కలర్ జిరాక్స్‌లను చూపిస్తున్నారని పలువురు కండక్టర్లు ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సజ్జనార్ ఒరిజినలు చూపించాలని స్పష్టం చేశారు. జిరాక్స్ చూపించడం వల్ల సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారని సజ్జనార్ పేర్కొన్నారు. ప్రయాణ సమయం కూడా పెరుగుతోందన్నారు. మహాలక్ష్మి పథకం కింద బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని తెలంగాణ మహిళలకు మాత్రమే వర్తింపజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల మహిళలు మాత్రం డబ్బు చెల్లించి విధిగా టికెట్ తీసుకుని, తమకు సహకరించాలని సజ్జనార్ కోరారు. అడ్రస్ ప్రూఫ్ లేని పాన్ కార్డును ఉచిత ప్రయాణానికి ఉపయోగించలేరని స్పష్టం చేశారు. గుర్తింపు కార్డులు కచ్చితంగా స్పష్టమైన ఫోటో, అడ్రస్ ఉండాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు చెల్లిబాటు అవుతుందన్నారు. పాన్ కార్డుకు చిరునామా లేనందున ఉచిత ప్రయాణానికి చెల్లుబాటు కాదని సజ్జనార్ ట్విట్టర్ లో పేర్కొన్నారు. జారీ చేసిన జీరో టిక్కెట్ల సంఖ్య ఆధారంగానే రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ఆర్టీసీకి డబ్బు ఇస్తుందని సజ్జనార్ వివరించారు. మహిళలు జీరో టికెట్ లేకుండా ప్రయాణం చేస్తే సంస్థకు నష్టమని, కావున ప్రతి మహిళ కూడా జీరో టికెట్ తీసుకోవాలని సజ్జనార్ కోరారు.

## రేడిమిక్స్ ప్లాంట్ వద్దని అందోళన

**రంగారెడ్డి** కేఈహెచ్బీ లోని జనావాసాల మధ్య రేడిమిక్స్ ప్లాంట్ ఏర్పాటును నిలిపి వేయాలని స్థానికులు డిమాండ్ చేసారు. హైదర్ నగర్ లోని ప్రణీత్ నిర్మాణ సంస్థ ప్రధాన గేటు వద్ద ఆందోళన చేపట్టారు సమీపంలోని వర్టెక్స్ ప్రిమియో అపార్ట్ మెంట్ నివాసితులు. జిహెచ్ఎంసి, పొల్యూషన్ బోర్డుకు ఫిర్యాదులు చేసిన ఎవరూ పట్టించుకోవడంలేదని ఆందోళన చేసారు.

## కాంగ్రెస్ నేతపై దాడి.. తీవ్రగాయాలు

**హైదరాబాద్** జూబ్లీ హిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ కాంగ్రెస్ నాయకుడు వేముల యాదయ్యపై దాడి జరిగింది.

ఎన్నికలలో జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కు వ్యతిరేకంగా ప్రచారం చేసాడని యాదయ్య ఆరోపించాడు. బోరబండ పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే అనుచరుల పై ఫిర్యాదు చేసాడు. వేముల యాదయ్య పై ఆదివారం రాత్రి గుర్తుతెలియని అగంతకులు దాడి చేశారు. ఈ దాడిలో వేముల యాదయ్య కు తీవ్ర గాయాలు పాలై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు

## బిఆర్ఎస్ ఎంపీపీ రాజీనామా

**నల్గొండ** సూర్యాపేట జిల్లా కోదాడ ఎంపీపీ చింత కవితారెడ్డి తన ఎంపిపి పదవికి రాజీనామా చేశారు...రాజీనామా లేఖను జిల్లా సీఈవో సురేష్ కుమార్ కు అందజేశారు.. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు ప్రధాన అనుచరురాలుగా ఉన్న ఎంపీపీ కవితపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని గతంలోనే కలెక్టర్ కి ఎంపీటీసీలు దరఖాస్తు చేశారు... దీంతో ఈనెల 17న అవిశ్వాసం తీర్మానం ఉండటంతో ఎలాగు అవిశ్వాసంలో నెగ్గే పరిస్థితి లేకపోవడంతో ఎంపీపీ కవిత రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది

## గూర్తూరులో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్‌కు భూమిపూజ

**మహబూబాబాద్** పాలకుర్తి నియోజకవర్గంలోని గూర్తూరులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కు భూమిపూజ జరిగింది. ఝాన్సీ, రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ఏర్పాటు చేసారు. 75 ఎకరాల స్వంత స్థలంలో నిర్మాణానికి ఏర్పాట్లు చేసారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి ఝాన్సీ, రాజేందర్ రెడ్డి భూమి పూజ చేసారు. ఝాన్సీ రెడ్డి ఎన్నికలకు ముందే స్కిల్ సెంటర్ నిర్మాణానికి హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. స్కిల్ సెంటర్ నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ అందించనుంది. ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, రామ్ చంద్రు నాయక్, బీర్ల ఐలయ్య, నాగరాజు, గండ్ర సత్యనారాయణ, మురళి నాయక్, దొంతి మాధవరెడ్డి, మాజీ ఎంపీ రాజయ్య, పలువురు డీసీసీ అధ్యక్షులు తదితరులు పాల్గోన్నారు.

## గ్రామ పంచాయతీలకు సహాయ సహకారాలు

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**

**పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 20 లక్షల రూపాయల నిధులతో గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు

ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నువ్వు గజమాలతో పాలకవర్గం సన్మానించింది.ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు, గ్రామంలో పెండింగ్లో ఉన్న పనులకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, కాట్నేపల్లి నుండి నీరుకుల వరకు బిటి రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ జడ్పీటీసీ మినుపాల స్వరూప ప్రకాష్ రావు, ఎంపీపీ బాలాజీ రావు, గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి , ఉపసర్పంచ్ సాయి శేఖర్ గౌడ్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజనులు శ్రమదానంతో

# రోడ్డు మరమత్తులు



**అరకులోయ** అరకు నియోజకవర్గం డుంబ్రిగుడ మండలం కితలంగి పంచాయితి రంగిసింగిగుడ గ్రామ గిరిజనులు పాలకులు కోసం ఎదురు చూసి విసిగిపోయి గిరిజనులు స్వయంగా శ్రమదానం చేసి గుంతలు పూడ్చి రోడ్డు మరమత్తులు నిర్మించుకున్నారు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 70శాతం పనులు పూర్తి అయి ఉంది మిగిత పనులు పూర్తి చేసి రాకపోకలు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు రోడ్డు పూర్తి చేయాలని అధికారులకు పాలకులకు ఎన్ని సార్లు విన్నవించినా చలనం లేదు రంగ్సింగ్ గుడ గ్రామస్థులు శ్రమదానం తో రోడ్డు మరమ్మతులు చేపట్టారు వైసీపీ నాయకులు గడపగడప కార్యక్రమంలో కొబ్బరికాయ కొట్టి ఇప్పటి వరకు రోడ్డు మరమత్తులు చేయకపోవడం శోచనియమని తెలుగు దేశం పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గొల్లోరి ప్రసాద్ డిమాండ్ చేశారు

## వృద్ధ రైతును బాధించడం

# తగదని జెసికి వినతి



**కాకినాడ :** వ్యవసాయ చేస్తూ జీవనాధారం గడుపుతున్న తనను రెవెన్యూ అధికారులు బాధిస్తున్నారంటూ గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామానికి చెందిన ఎరికిరెడ్డి చంద్రరాయుడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియకు వినతి పత్రాన్ని అందించారు. సోమవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో జెసికి ఈ వినతి పత్రాన్ని అందించి చంద్రరాయుడు ఆవేదనను వెలిబుచ్చారు.

కొడవలి గ్రామంలోని సర్వేనెంబర్ 95/3లో తనకు 25 సెంట్లు భూమి ఉందని ఆ భూమిని తాను 1996లో కొనుగోలు చేశానని దానికి రెవెన్యూ అధికారులు 25 సెంట్లతో కూడిన పాస్బుక్కును కూడా అందించారన్నారు. ఈ మధ్యకాలంలో చేసిన జగనన్న రీ సర్వేలో 9 సెంట్లుగానే ఆన్లైన్లో చూపిస్తుందని దీనిపై తాము ఫిర్యాదు చేయగా మండల సర్వేర్ వచ్చి సర్వే చేయించగా వారు కూడా 25 సెంట్లుగా నమోదు చేశారన్నారు. అయినా 25సెంట్లగా మార్పు చేయటం లేదన్నారు. దీనిపై ఎన్నోసార్లు మండల, రెవెన్యూ డివిజన్ స్థాయి అధికారులకు వినతి పత్రాలు అందించినా ఇంతవరకు న్యాయం జరగలేదని ఎరికిరెడ్డి వాపోయారు. ఈ భూమి విషయంపై సమాచార హక్కు చట్టం ద్వారా అర్జీ పెట్టగా వారు పోలవరం కాలువ తవ్వకాలలో భూమి పోయిందంటూ చేదులూరి నూకరాజు అనే వ్యక్తికి నష్టపరిహారం ఇచ్చామని చెప్పారు. అయినా తనకు సంబంధం లేకపోయినా రీ సర్వేలో 9 సెంట్లు మాత్రమే చూపడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. రైతుగా తాను ఎవరిని ఆశించకుండా జీవనాధారం గడుపుతుంటే రెవెన్యూ అధికారులు చేసిన తప్పులకు తాను కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నానంటూ వాపోయారు. తక్షణమే దస్తావేజు ప్రకారం పాస్ బుక్లో ఉన్న మాదిరిగా ఆన్లైన్లో 25 సెంట్లుగా భూమి మార్పు చేసి తనకు న్యాయం చేయాలని వృద్ధ రైతు చంద్రరాయుడు జెసిని కోరారు.

# యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ



**కౌతాళం** యువకులు ఆట పోటీల్లో ఉత్సాహంతో తల్లితండ్రుల ప్రోత్సాహంతో ముందుకు రావాలని మండల నాయకులు ప్రహ్లాద చారి పేర్కొన్నారు. కౌతాళం గ్రామం నందు ఎమ్మెల్యే .బాల నాగిరెడ్డి సహకారంతో గ్రామం లోని యువకులకు సుమారు 50 వేల రూపాయలతో క్రికెట్ క్రీడా సామాగ్రిలను మండల కన్వీనర్ శ్రీ దేశాయ్ ప్రహల్లధ్ ఆచారి చేతుల మీదుగా అందించారు. వారు మాట్లాడుతూ ఆట పోటీల్లో గెలుపు ఓటమి సహజమని స్నేహితుల పరిచయాలు ఎంతో ఆనందాన్ని ఇస్తాయని యువకులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ పాల్ దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జీ స్వామి,చౌదరీ బసవ, ఉప సర్పంచ్ సక్కరి తిక్కయ్య, చైర్మన్ వడ్డే రామన్న, మాజీ సర్పంచ్ అవతారం మరియు నాయకులు ఉమాపతి, భీమేష్, సమ్మధ్, రాజ్ఆహ్మధ్, వార్డ్ మెంబర్ రామకృష్ణ, సుమన్, యాలీ ఖాసీం, బాషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాసర బస్ స్టాండ్ ప్రహరీ గోడ నిర్మాణంలో వివాదం

**బాసర** నిర్మల్ జిల్లా బాసర బస్టాండ్ ప్రాంగణంలో ఆర్టీసీ అధికారుల సమక్షంలో ప్రహరీ గోడ నిర్మాణం పనులు గత వారం రోజులుగా కొనసాగుతున్నాయి. ప్రహరి గోడ నిర్మాణంలో భాగంగా స్థానిక వ్యాపారులకు, ఆర్టీసీ అధికారులకు మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. ప్రహరీ గోడ నిర్మాణం పనులను పర్యవేక్షిస్తున్న బైంసా డిపో మేనేజర్.అమృత. తోటి సిబ్బందితో కలిసి ప్రాంగణంలో అక్రమంగా ఉన్న దుకాణలను తొలగించాలని ఆమె కోరారు.మేము ఆర్టీసీ పరిధిలో లేమని ఆర్ అండ్ బి, గ్రామపంచాయతీ పరిధిలో భాగమైన ఖాళీ స్థలంలో గత కొన్ని ఏళ్లుగా వ్యాపారం చేసుకుంటున్నామని, తమను తొలగించడం సభాబు కాదని స్థానిక వ్యాపారులు అధికారులను నిలదీశారు.తమ దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయంటూ చెప్పుకొచ్చినప్పటికి డిపో మేనేజర్ అమృత ఎవరిచ్చారు పర్మిషన్ అంటూ స్థానిక వ్యాపారులను నిలదీశారు.ఏదేమైనా స్థానిక బస్టాండ్ ఆవరణ పరిధిలో ఉన్న దుకాణాలను వెంటనే తీసివేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ అమృత వెల్లడించారు.దీంతో అక్కడ అధికారులకు వ్యాపారస్తులకు స్వల్ప వాగ్వదం జరిగింది.

## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ఖమ్మం** పరిష్కార స్వభావం కలిగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ జిల్లా అధికారులను ఆదేశించారు.నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన "గ్రీవెన్స్ డే"లో పలు సమస్యలకు సంబంధించి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి తగు చర్యలకై సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత,సామూహిక,సమిష్టి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీవెన్స్ డే"లో అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్నాయక్, ఆర్డిఓ గణేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ మాయ

- మెడికల్ షాపుల్లో ఫార్మసిస్టులు కనిపించరు
- కేవలం సర్టిఫికెట్లతోనే దుకాణాల నిర్వహణ
- రూపాయి టాబ్లెట్ 10 రూపాయలకు అమ్మకం
- తనిఖీలకు రాని డ్రగ్స్ అధికారులు



**నందికొట్కూర్ :** నందికొట్కూరు నియోజకవర్గం లో మెడికల్ షాపుల్లో మందుల అమ్మకాల్లో అంతా మాయగానే కనిపిస్తోందని ఆరోపణలు వినవసున్నాయి. 6 మండలాల్లో పలు మెడికల్ షల్లో ఫార్మాసిస్టులు లేకుండానే దుకాణాలు నిర్వహిస్తున్నారు. కేవలం ఫార్మసిస్టుల ధృవీకరణ పత్రాలు మాత్రమే షాపులో వేలాడుతాయి. వారు ఎవరో కూడా మెడికల్షాపు నిర్వహించే దుకాణాదారులకు తెలియని పరిస్థితి. ఆసర్టిఫికెట్ వారికి నెలనెలా వారు కుదుర్చుకున్న సొమ్ములు చెల్లించటమే వారిపని, కొంతమంది మెడికల్ షాపులు నిర్వహించేవారు ధనార్జనే ధ్యేయంగా వ్యాపారధోరణితో వ్యవహరిస్తున్నారు. ధరల్లో వ్యత్యాసం ఉన్నా అడిగే వారే లేరు. బ్యాచ్ నెంబర్లు మార్చినకిలీమందుల దందా కొనసాగుతున్నట్టు పలు ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారస్తులకు మెడికల్?కాణాలకు సరఫరా చేసే ప్రతి డ్రగ్ పై బ్యాచ్ నెంబరు ఉంటుంది. బ్యాచ్నాంబర్లు మార్చి నకిలీమందుల దందాకూడా కొనసాగుతుందని తెలిసింది. మెడికల్ షాపులపై ఔషధ నియంత్రణ అధికారుల నిఘా పూర్తిగా కొరవడిందని తెలిసింది. పలు ప్రాంతాలల్లో కొంత మంది ఆర్.ఎం.పిలు. పి.ఎం.పిలు కూడా తమ దగ్గరకు వచ్చిన పేషెంట్లకు వారే మందులు విక్రయిస్తున్నారని తెలిసింది. అయితే నిబంధలను పాటించకుండా మందులు విక్రయిస్తున్నారనే విషయంపై తనిఖీలు లేకపోవడం అక్రమాలకు తావిస్తోంది. ప్రస్తుతం మెడికల్షపులవారు కొంతమంది బ్రాండెడ్ మందుల విక్రయాలు జరపకుండా వాటిస్థానంలో జనరిక్ మందులు అమ్ముతున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి.

అయితే బ్రాండెడ్ జనరిక్ మందుల నాణ్యతలోఎటువంటి వ్యత్యాసం లేదని అధికారులు చెపుతున్నప్పటికీ తక్కువధరకు లభించే జనరిక్ మందులను బ్రాండెడ్ మందుల స్థానంలో అమ్మి కొందరు మెడికల్షాపుల వారు దోచుకుంటున్నారు. కొన్నిమందుల నాణ్యత ఒకేరకంగా ఉన్నా అదే మందు బ్రాండెడ్ కంపెనీ షుమారు 200 విక్రయింస్తుండగా జనరిక్ షాప్ లో అదేమందు 60 రుపాయలకే విక్రయిస్తున్నారని తెలిసింది. అయితే పేషెంట్లు మాత్రం ఈ విషయంలో తీవ్రంగా నష్టపోతున్నారు. పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు మామూళ్ళకు అలవాటు పడి తమకేమి తెలియదన్నట్టు వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తోంది. పేదలకు అందుబాటులోకి రావాల్సిన జనరిక్ మందులను అధి కారులు ఎందుకు ప్రోత్సహించడంలేదని విమర్శలువస్తున్నాయి. మెడికల్షపులవారు జనరిక్ మందుల్లో నాణ్యత ఉండవని ప్రచారంచేస్తున్నారని తెలిసింది. ఏదిఏమైనా ఔషధ అధికారుల నిఘా కొరవడడంతో కారణంగా చెబుతున్నారు

## పాములపాడులో

# అంగన్వాడీలు చేస్తున్న సమ్మె

- మద్దతు పలికిన నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర. శివానందరెడ్డి



**పాములపాడు** పాములపాడు మండల కేంద్రంలో, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ఙ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీలు గత 28 రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన దీక్షా కార్యక్రమానికి నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర. శివానందరెడ్డి తన మద్దతును ప్రకటించి, సంఘీభావం తెలియజేశారు. మాండ్ర. శివానందరెడ్డి గారికి పాములపాడు మండలంలోని అంగన్వాడి వర్కర్లు, హెల్పర్స్ శాలువా కప్పి, పూలమాలలు వేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మాండ్ర. శివానందరెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు వారి కనీస వేతనం తెలంగాణలో ఇచ్చే వేతనం కన్నా, ఎక్కువ వేతనం ఇస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈరోజు కనీసం పట్టించుకోకపోవడం దారుణం అని అన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చాక అంగన్వాడీల హామీలను నెరవేర్చేవిధంగా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్తామని నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర.

శివానందరెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం అంగన్వాడి వర్కర్స్ ఙ హెల్పర్స్ యూనియన్ నాయకులు బి.శివలక్ష్మి, బి.స్వాతి, రవణమ్మ బాయి, నాగమద్దమ్మ, సి. నాగమణి తదితరులకు మెడలో పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర ఎస్సి సెల్ ఆర్గనైసింగ్ సెక్రెటరీ జయసూర్య, మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి, నాయకులు సి.గోవిందు,తిమ్మారెడ్డి,హరనాథ రెడ్డి, బండ్లమూరి.వెంకటేశ్వర రావు, బండ్లమూరి. చంద్రశేఖర్ , పూసల కృష్ణ, జూటూరు అబ్దుల్ హాఫీజ్ , లింగాల స్వాములు, లింగేష్ గౌడ్ , నాగార్జున రెడ్డి, శేఖర్ , లింగస్వామి, రుద్రవరం కరీంబాష, బషీర్ అహ్మద్, మౌలాలి,బాబు,భాస్కర్ రెడ్డి,సుంకన్న, తూడిచెర్ల వెంకటేశ్వర్లు,మల్లీశ్వర్ రెడ్డి,ఆంజనేయులు గౌడ్ ,రమేష్ నాయక్ , శివ నాయక్ ,వెంకటేశ్వర్లు యాదవ్, శివ శంకర స్వామి, ప్రసాద్ రెడ్డి, పలచాని. మహేశ్వర రెడ్డి,జమీల్,రసూల్, వేంపెంట స్వాములు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బి.రామేశ్వరావు, మండల కార్యదర్శి డి.స్వామన్న, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు టి. వెంకటేశ్వరరావు, ఎస్.ఆర్.రమణ ఎస్.బాలయ్య, యన్.బాల యేసు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ.మద్దిలేటి, సోషల్ మీడియా ప్రతినిధులు షైన్, ప్రవీణ్,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

**నంద్యాల** పట్టణంలోని రోటరీ భవన్ నందు రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో 50 మంది దివ్యాణులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని క్లబ్ అధ్యక్షులు దండే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు దండే దస్తగిరి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల సేవే పరమావధిగా పనిచేస్తుందని, క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు విశేషణ స్పందన వస్తుందని, దాతలు కూడా సేవా కార్యక్రమాలు కొనసాగించడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. రోటరీ పి.డి.జి చిన్నపరెడ్డి మనవడు శ్రీకర్ రెడ్డి పేరు మీదుగా 50 మంది దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని క్లబ్ సెక్రటరీ సుధ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ పి.డి.జి రామలింగారెడ్డి,పి.డి.జి రామమూర్తి, సుబ్బరామయ్య, లక్కభూషణం రామచంద్ర, సత్యనారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి కళామురళి, కాశి గారి శ్రీను, నాగరాజు మొదలగు రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లో ప్రసవం

## - తల్లీబిడ్డలు క్షేమం

**శ్రీకాకుళం** శ్రీకాకుళం జిల్లా మందస మండలం సవర తులసిగాం గ్రామానికి చెందిన గర్భిణి ఎర్ర సబిత (27)కు అర్ధరాత్రి దాటిన వేళ గుర్తు నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు స్థానికంగా ఉన్న ఆశా వర్కర్, 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని పురుష నొప్పులతో బాధపడుతున్న గర్భిణీకు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో అంబులెన్స్ లోనే పండంటి ఆడబిడ్డకు ఆమె జన్మనిచ్చింది. అనంతరం తల్లి బిడ్డలను హరిపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారు. దీంతో 108 సిబ్బంది ఉప్పాడ గోపాలకృష్ణ, వాయలపల్లి మురళీమోహన్ కు ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# టార్గెట్ గురి పెట్టిన జిల్లా ఎస్పీ

## - మొబిలైజేషన్‌లో భాగంగా కళ్యాణి డ్యాం ఫైరింగ్ రేంజ్ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ



**తిరుపతి** వార్షిక ఏ.ఆర్. మొబిలైజేషన్ లో బాగంగా జరుగుతున్న ఫైరింగ్ ప్రాక్టీసులో లో భాగంగా ఈ రోజు కల్యాణి డ్యామ్ వద్ద గల పోలీస్ డిపార్టుమెంటు కు చెందిన ఫైరింగ్ రేంజ్ నందు ఏ.ఆర్. సిబ్బంది మరియు అధికారులకు ఫైరింగ్ ప్రాక్టీసు నిర్వహిస్తుండగా జిల్లా ఎస్పీ గారు ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఎస్పీ గారు కూడా స్వయంగా పలు రకాల తుపాకులతో నీల్ పోజిషన్, స్టాండింగ్ పొజిషన్ మరియు లయింగ్ పొజిషన్ లో అత్యాధునిక ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేసి సిబ్బందిలో ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భముగా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్.,గారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ దళ పోలీసుల సేవలు చాలా కీలకమని అత్యవసర సమయాలలో ప్రజల, ప్రభుత్వ, ధన, ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని తెలిపారు. ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్ నందు ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఫైరింగ్ రేంజ్ నందు క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యం వహిస్తుందని కావున ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు ఫైరింగ్ ప్రాక్టీసెస్ ను జాగ్రత్తగా చేయాలనీ సూచించారు.. అనంతరం ఏఆర్ పోలీసు అధికారులు, సిబ్బందికి ఫైరింగ్ ప్రక్రియ గూర్చి ఎస్పీ గారు పలు సూచనలు అందించారు. ప్రతి ఒక్క బుల్లెట్టు టార్గెట్ (లక్ష్యం) వైపే బుల్ పడే విధంగా తర్ఫీదు పొందాలని సూచించారు, అదేవిధంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని జిల్లా పోలీసు శాఖ యొక్క ఉన్నతి కోసం ముందడుగు వేయాలని అన్నారు.. జిల్లా రాష్ట్రంలోనే అతి పెద్ద జిల్లా ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం ఇక్కడే ఉన్నందున ఇక్కడ విఐపి లు, వివిఐపి లకు ఒక పక్క సరైన భద్రతను కల్పిస్తూ.. మరోపక్క ప్రజా రక్షణ కొరకు అహర్నిశలు పాడుతున్నారనీ కొనియాడారు. ఇలాంటి పరిస్థితిలో ప్రముఖులకు భద్రత కల్పించాలని వారికి రక్షణ కల్పించాలని కొన్ని నెలలు శిక్షణ అవసరమని అందులో భాగంగానే వార్షిక మొబిలైజేషన్ లో భాగంగా నిర్వహించడం జరుగుతున్నదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు కులశేఖర్ శాంతిభద్రత, విమల కుమారి నేర విభాగం, రాజేంద్ర సెబ్, డిఎస్పీలు గిరిధర ఎస్బి, కాటమరాజు దిశ, భాస్కర్ రెడ్డి తిరుమల, యశ్వంత్ చంద్రగిరి, భవ్య కిషోర్ రేణిగుంట, సురేంద్ర రెడ్డి తిరుపతి, రవికుమార్ క్రైమ్, రవీంద్రారెడ్డి ఏఆర్, చంద్రశేఖర్ ఏఆర్, సిఐలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**గుడివాడ** గుడివాడ సీఐ కిషోర్ బాబు రానున్న సంక్రాంతి పండగ సందర్భంగా చట్ట విరుద్ధ కార్యకలాపాలకు ఎవరైనా పాలుపెడితే సహించేది లేదని అట్టువారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ కిషోర్ బాబు హెచ్చరించారు. ఈరోజు సర్కిల్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లందరును సర్కిల్ ఆఫీస్ కి పిలిపించి వారందరికీ కౌన్సిలింగ్ ఇచ్చారు రానున్న రోజుల్లో సంక్రాంతి పండగ నిమిత్తం కోడి పందాలు,పేకాట, చిత్తులాట అలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు ఎవరైనా పాలు పడితే వారిని గుర్తించి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కిషోర్ బాబుకు సమాచారం అందించాలి అని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సిఐ కిషోర్ బాబు కోరారు.సమాచారం ఈ ఫోన్ 9440627046 నెంబర్ కి అందచేయాలి అని సీఐ కిషోర్ బాబు తెలిపారు.

# ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు..

## - మాల్దీవుల రాయబారికి విదేశాంగ శాఖ సమన్లు



**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్రమోదీపై మాల్దీవుల మంత్రుల వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో ఆ దేశ రాయబారికి భారత్ సమన్లు జారీచేసింది. సోమవారం ఉదయం ఢిల్లీలోని మాల్దీవుల హై కమిషనర్ ఇబ్రహిం శహీద్ సౌత్‌బ్లాక్‌లోని విదేశీ వ్యవహారాల శాఖ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన ఘటనపై వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది.ఇటీవల ప్రధాని మోదీ లక్షద్వీప్ పర్యటనను ఉద్దేశిస్తూ మాల్దీవుల మంత్రులు సామాజిక మాధ్యమాల్లో చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. దీనిపై సర్వత్రా విమర్శలు రావడంతో అక్కడి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. భారత్, ప్రధాని మోదీపై తమ మంత్రులు, అధికారులు చేసిన వ్యాఖ్యలతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నది. సోషల్‌మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన ముగ్గురు మంత్రులు మాల్షా షరీఫ్, మరియం షవానా, అబ్దుల్లా మాజిద్, ప్రభుత్వ అధికారుల్ని సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించింది. తమ ఎంపీలు భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం ఆమోదనీయం కాదని, ఆ వ్యాఖ్యలు తమ ప్రభుత్వ, ప్రజల వైఖరిని ప్రతిబింబించవని మాల్దీవుల విదేశాంఖ శాఖ తెలిపింది.

**అసలేం జరిగిందంటే..** ప్రధాని మోదీ ఇటీవల లక్షద్వీప్‌లో పర్యటించారు. అక్కడి సముద్రంలో స్నార్కెలింగ్ చేశారు. సాహసాలు చేయాలనుకునేవారు.. తమ లిస్టులో లక్షద్వీప్‌ను చేర్చుకోవాలని సూచిస్తూ ఫొటోలను షేర్ చేశారు. ఈ పోస్ట్‌పై మాల్దీవుల మంత్రులు అభ్యంతర వ్యాఖ్యలు చేశారు. ప్రధానిని ఇజ్రాయెల్ పప్పెట్‌గా అభివర్ణిస్తూ ఓ మంత్రి దుర్భాషలు చేశారు. భారత్‌ను ఆవు పేడతో పోల్చారు. మరో ఇద్దరు మంత్రులు కూడా ఇదే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిపై దుమారం రేగింది.

## వృత్తి విద్యా కోర్సు విద్యార్థులకు

# ఇండస్ట్రియల్ విజిటింగ్



**డోన్** డోన్ పట్టణం పాతపేట సోమవారం ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు వృత్తి విద్యా కోర్సు చదువుతున్న విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిటింగ్ ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి తెలిపార, అందులో భాగంగా విద్యార్థులను ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ కు తీసుకెళ్లి, ఆపరేటర్ వెంకటప్ప నాయుడు తో 33కేవి సబ్ స్టేషన్ కు పవర్ సప్లై 132కేవి నుండి స్టెప్ డౌన్ ట్రాన్స్ ఫార్మర్ ద్వారా ఎలా తగ్గించుకోవాలో, అలాగే 33కేవి సబ్ స్టేషన్ నుండి 11కేవిగా, రూరల్ ట్రాన్స్ ఫార్మర్ ద్వారా ఎలా పంపిణీ చేయాలో విశదీకరించారు. దైనందిత జీవితంలో విద్యుత్ సరఫరా ఎంతో ముఖ్యమని, మనం విద్యుత్ ను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో వొకేషనల్ ట్రైనర్ మహేష్, అల్లి పీరా, సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి,రవిశేఖర్, లక్ష్మయ్య, సుబాన్, బాబు, సుబ్బారాయుడు, ముని రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల నిరసన

**ఏలూరు** పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం మార్టేరు సెంటర్లో ఆటో యూనియన్ కార్మికులు ఆధ్వర్యంలోజగన్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జీవో ను రద్దు చేయాలి కోరుతూ నిరసనకు దిగారు.ఆటో యూనియన్లు బందుకు పిలుపునివ్వడంతో.. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసి.. ఆటోవాలాల పొట్ట కొట్టొద్దు అని కోరారు. ఎంతోమంది ఆటో నడుపుకుని జీవనం సాగిస్తున్నారని ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే ఎన్నో కుటుంబాలు రోడ్డు పడతాయి ఆవేదన వ్యక్తం చేశారు.ఏ ప్రభుత్వం వచ్చినా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే.. చూస్తూ ఊరుకోం మని .. నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే.. మా ఓటు ద్వారా ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామన్నారు

# అమలాపురం కలెక్టర్ కార్యాలయం ఎదుట మత్స్యకారుల ఆందోళన

**అమలాపురం** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మత్స్యకారులు ఆందోళన కు దిగారు. ఓఎన్జేసీ, గెయిల్ ,వేదాంత ఆయిల్ కంపెనీల వల్ల తీవ్ర నష్టపోతున్నామంటూ ఆందోళన చేసారు.

వాడలరేవు, ఎస్. యానం ప్రాంతాల్లో ఉన్న ఆయిల్ కంపెనీల వల్ల సముద్రంలో మత్యసంపదంత పోయింది. ఓఎన్జిసి కార్యకలాపాల వల్ల సముద్రంలో మత్స్య సంపదంత పోయింది. సముద్రంలో వేటకు వెళ్లి ఖాళీగా తిరిగి వస్తున్నామని అన్నారు. అమలాపురం నియోజకవర్గం లోని 24 మత్స్యకార గ్రామాల ప్రజలు రోడ్డున పడ్డాం. ఓఎన్జిసి ఆయిల్ కంపెనీలు తక్షణమే ఆదుకోవాలంటూ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు.

# పూర్ణకుంభం సర్కిల్ సిద్ధం చేయండి

**- కమిషనర్ హరిత**



**తిరుపతి** పూర్ణకుంభం సర్కిల్ పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. తిరుపతి ఆర్టీసి బస్టాండ్ వద్ద శ్రీనివాససేతు క్రింద ఏర్పాటు చేస్తున్న సుందరీకరణ పనుల్లో భాగంగ జరుగుతున్న పనులను సోమవారం కమిషనర్ హరిత ఐఏఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ ఇదే సర్కిల్లో గతంలో పూర్ణకుంభం ప్రతిమ, ఎమ్మెస్ సుబ్బలక్ష్మి విగ్రహం, తెలుగుతల్లి విగ్రహం వుండేదని, శ్రీనివాససేతు నిర్మాణంలో భాగంగా విగ్రహాలను భద్రపర్చడం జరిగిందని వివరించారు. శ్రీనివాససేతు నిర్మాణం పూర్తి అయినందున ఇదే సర్కిల్లో పూర్ణకుంభం ప్రతిమను, ఎమ్మెస్ సుబ్బలక్ష్మి, తెలుగుతల్లి విగ్రహాలను, అదేవిధంగా సపాయి మిత్ర కార్మికుల విగ్రహాలను కూడా ఈ సర్కిల్ నందే ప్రతిష్టించడం జరుగుతుందన్నారు. త్వరగా పనులు పూర్తి చేసి విగ్రహాలు ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని, అదేవిధంగా విగ్రహాల కూడళ్ళలో సుందరీకరణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, పచ్చదనం పెంపుపై శ్రద్ధ తీసుకోవాలని మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్ కు కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు.

# నేడు మండలంలో పర్యటించనున్న నారా భువనేశ్వరి

**- నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మృతుల కుటుంబాల పరామర్శ**

**- ఏర్పాట్లను పరిశీలించిన నియోజకవర్గ ఇన్చార్జి కేఈ శ్యాంబాబు.**



**తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని గల కడమకుంట్ల,మిటే తాండ గ్రామాలకు మంగళవారం రోజున నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి వస్తున్నట్లు పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ కేఈ శ్యాం బాబు తెలియజేశారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు సమయంలో మనోవేదనకు గురై కడమకుంట్ల గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డే చిన్న రాముడు,మిటే తాండ మాజీ ఎంపీటీసీ రమావత్ లక్ష్మి లు మరణించారు. నిజం గెలవాలి అనే కార్యక్రమంలో భాగంగా మరణించిన కుటుంబాలను పరామర్శించి, బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని ఆమె అందజేయనున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని కే.ఈ శ్యాంబాబు తెలియజేశారు.అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను పత్తికొండ నియోజకవర్గ ఇన్చార్జి కేఈ శాంబాబు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,బీసీ సెల్ మండల ప్రెసిడెంట్ సంఘాల కృష్ణ,రాము నాయక్,తులసి నాయక్,తదితర మండల నాయకులు

# ఉద్యోగులందరికీ ఇళ్లపట్టాలు

# ఇచ్చిన ఘనత టీటీడీదే

**- ఇది నా చేతులమీదుగా జరగడం పూర్వజన్మ సుకృతం**

**- రిటైర్డ్ ఉద్యోగుల ఇంటిస్థలాల కల కూడా నెరవేరుస్తాం - టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి**






**తిరుపతి** దేశంలో ఏ ప్రభుత్వ ఉద్యోగికీ లేనివిధంగా అతి తక్కువ ధరకు ఉద్యోగులందరికీ ఇళ్లపట్టాలు ఇచ్చిన ఘనత టీటీడీకే దక్కుతుందని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి తెలియజేశారు. ఉద్యోగులకు తన చేతులమీదుగా ఇంటిపట్టాల పంపిణీ జరగడం పూర్వజన్మ సుకృతమన్నారు. టీటీడీ ఉద్యోగులకు రెండో విడత ఇంటి పట్టాల పంపిణీ పండుగ కార్యక్రమం సోమవారం ఉదయం తిరుపతి మహతి ఆడిటోరియంలో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు ఇంటి స్థలాల పంపిణీ పై కొంతమంది విమర్శలు చేశారని, ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగులకు ఉచితంగా ఇంటి స్థలాలు మంజూరు చేసినట్లు చెబితే తాము కూడా ఉచితంగా ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు .ఉద్యోగులకు మేలు చేయాలనే ఏకైక లక్ష్యంతో నిస్వార్థంగా చేస్తున్న ఈ కార్యక్రమంపై కొంతమంది వ్యక్తులు, కొన్ని మీడియా సంస్థలు ఆరోపణలకు దిగడం మంచిది కాదన్నారు. ఉద్యోగులకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. 17 సంవత్సరాల క్రితం తాను టీటీడీ చైర్మన్ గా ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డిని కలిసి ఉద్యోగుల ఇళ్ల స్థలాల విషయమై చర్చించినట్లు చెప్పారు. తన ఒత్తిడి వల్లే ఉద్యోగులకు ఇంటిస్థలాలు మంజూరు చేసినట్టు 2009లో శ్రీ వైఎస్ రాజశేఖరరెడ్డి ఇదే వేదిక మీద తెలియజేశారని ఆయన గుర్తు చేశారు.ఉద్యోగులందరికీ ఇంటి స్థలాలు ఇప్పించే విషయం గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాను సంప్రదించినప్పుడు ఆయన ఉద్యోగులందరికీ ఉచితంగా ఇంటి స్థలాలు ఇద్దామని చెప్పారన్నారు. అయితే చట్ట ప్రకారం ఇందులో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న కారణంగానే నామమాత్రపు ధరతో ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులందరికీ కూడా ఇంటి పట్టాలు మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి అంగీకరించారన్నారు. ఈ కార్యక్రమాన్ని సాకారం చేయడంలో ఈఓ ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, ఇతర కార్యనిర్వాహకవర్గం తనకు చేదోడు వాదోడుగా ఉండి ముందుకు నడిపించారని చైర్మన్ అభినందించారు.మూడో విడతగా రిటైర్డ్ ఉద్యోగులు, మిగిలిన ఉద్యోగులందరికీ ఇంటిస్థలాలు ఇవ్వడం కోసం ఏర్పేడు మండలం పాగాలి వద్ద 350 ఎకరాల భూమి టీటీడీకి ఇవ్వడంలో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి కృషి కూడా అభినందనీయమన్నారు. ఇందుకోసం ధర్మకర్తల మండలి సమావేశంలో 87 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేయించడంలో ఈవో ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. తాను పేరు కోసం కాకుండా బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నానన్నారు. తాను రాజకీయాల్లో ఉండడం వల్లే ఎమ్మెల్యేగా, చైర్మన్ గా అయ్యానని, ఈ పదవులు రావడం వల్లే పేదల కోసం, ఉద్యోగుల కోసం తాను నిస్వార్థంగా పనిచేయగలుగుతున్నానని ఆయన చెప్పారు. ఎన్నో ప్రభుత్వాలు ఉద్యోగుల ఇళ్ల స్థలాల విషయం గురించి చూస్తాం, చేస్తామని చెప్పారు కానీ చేసింది మాత్రం శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి, శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన చెప్పారు. ఈ విషయాన్ని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఎప్పుడూ గుర్తుంచుకుని కృతజ్ఞతగా ఉండాలన్నారు.టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి మాట్లాడుతూ ఇళ్ల స్థలాలకు సంబంధించి ఉద్యోగులు ఎలాంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ భూమి అని, టీటీడీ సొమ్ము చెల్లించి కొనుగోలు చేసి ఉద్యోగులకు అందిస్తోందని, కోర్టు కేసులు ఉండవని స్పష్టం చేశారు. ఏర్పేడు వద్ద ఈ నెలాఖరు లోపు 450 ఎకరాలను ప్రభుత్వం నుండి స్వాధీనం చేసుకుని మూడో విడతలో రిటైర్డ్ ఉద్యోగులకు, ఉద్యోగులకు అందిస్తామన్నారు. శ్రీవారికి భక్తులంటే ఎంతో ప్రేమని, వారికి ఉద్యోగులు మరింత అంకితభావంతో సేవలందించాలని ఈవో కోరారు. భక్తులకు ఎంత మెరుగ్గా సేవలందిస్తే అంతగా భగవంతుని ఆశీర్వాదం లభిస్తుందన్నారు.జేఈవో శ్రీ వీరబ్రహ్మం మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక్కసారిగా ఇన్ని వేల మంది ఉద్యోగులకు ఇంటిస్థలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి, చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో శ్రీ ధర్మారెడ్డికి దక్కుతుందన్నారు. ఉద్యోగులకు మేలు చేయాలనే ఉద్దేశంతో పాలకమండలి అధ్యక్షులు కరుణాకరరెడ్డి, ఈవో ధర్మారెడ్డి నేతృత్వంలో అధికార యంత్రాంగం పని చేస్తోందన్నారు.

త్వరలోనే 4 వేల మందికి పైగా ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇంటిస్థలాలు అందజేస్తామని చెప్పారు.అనంతరం చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ధర్మారెడ్డి చేతులమీదుగా ఉద్యోగులకు ఇంటిస్థలం పత్రాలను పంపిణీ చేశారు. మొత్తం 1703 మందికి రెండో విడతలో ఇంటిస్థలాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జేఈవో సదా భార్గవి, సివిఎస్ఓ నరసింహ కిషోర్, డిఎల్వో వీరాజు, సిఈ నాగేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.జీవితాంతం గుర్తుంచుకుంటాం : ఉద్యోగులు తమ జీవితకాల కలను నిజం చేసిన ముఖ్యమంత్రి శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి, చైర్మన్ శ్రీ భూమన కరుణాకరరెడ్డి, ఈవో శ్రీ ధర్మారెడ్డిని తాము జీవితకాలం గుర్తుంచుకుంటామని పలువురు ఉద్యోగులు చెప్పారు.

# వెల్లివిరిసిన మతసామరస్యం



**కర్నూలు** ఎమ్మిగనూరు పట్టణంలో జనవరి 8 సోమవారం , పెద్ద పార్కు దగ్గర ఉన్న అలీ ఇంగ్లీష్ కోచింగ్ సెంటర్లో, భిన్నత్వంలో ఏకత్వం అనే అంశంపై జమాతే ఇస్లామి హింద్ వారు ఒక ఆత్మీయ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఎఫ్ డి సి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్లెల్లల్బ్రిడ్ రాజు మాట్లాడుతూ... దేశంలో అన్నదమ్ముల వలె కలిసి మెలిసి బ్రతుకుతున్న భారతీయులను తమ అధికారం కోసం తమ కుర్చీని కాపాడుకోవడం కోసం విభజించి పాలించే కుట్రలు జరుగుతున్నాయి మనమందరము ఐకమత్యంతో ఆ కుట్రలను ఎదురుకోవాలని చెప్పారు. అలాగే తాను గతంలో హిందువుల కోసం ఆంజనేయస్వామి గుడిని, మసీదుపురంలో ముస్లింల కోసము ఒక మసీదును నిర్మించినట్లు తెలిపారు. చిన్నప్పుడు తాను ముస్లిం తల్లుల పాలు తాగి పెరిగి పెద్దయినట్లు కూడా గుర్తు చేసుకున్నారు. మా తల్లిదండ్రులు మమ్మల్ని హిందువు ముస్లిము క్రైస్తవ అనే తేడాలు బేధ భావాలు లేకుండా సమ సమానతను మానవత్వాన్ని తెలుపుతూ పెంచి పెద్ద చేసినట్లు చెప్పారు. మతసామరస్యం కోసము జమాతే ఇస్లామీ హిందూ వారు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. మరో ముఖ్య అతిథి అయ్యప్ప స్వామి గుడి ధర్మకర్త అయినటువంటి ముఖ్య గురువు మల్లికార్జున గురుస్వామి మాట్లాడుతూ... ఎలాంటి విరోధ విద్వేషాలు వివక్షలు పెంచుకోకుండగా అందరూ కలిసిమెలిసి జీవించాలని చెప్పారు. ద్వేషం అనేది దేశానికి సమాజానికి మానవతకు మంచిది కాదని చెప్పారు.... గురు స్వామి ఇంకా అయ్యప్ప స్వామి యొక్క వ్రతము వాటి విధివిధానాలు కూలంకషంగా వివరించారు. లెక్చరర్ ఆలీ సార్ .., మానవులందరికీ ధర్మము ఒకటే, అందరి సృష్టికర్త ఒక్కడే. గతంలో వచ్చిన గ్రంథాలు గీత వేదాలు బైబిలు అన్నిటిని ఖురాను గ్రంథము సపోర్ట్ చేస్తుందని ధృవీకరిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరు కూడా తమ సృష్టికర్తకు లోబడి జీవిస్తూ మానవత్వంతో బ్రతకాలని తెలిపారు. స్థానిక జమాతే ఇస్లామీ హింద్ టౌన్ ప్రెసిడెంట్ చాందన్న.. భౌగోళికంగా మనమందరము భారతీయులము భారతదేశము మన మాతృభూమి. ధార్మికంగా మనమందరము ఒకే దేవుని దాసులము. మానవులందరూ ఒకే తల్లి తండ్రి సంతానము. వారిని వేదాలలో ఆదిదంపతులు అని బైబిల్ కురాన్ లో ఆదాము హవ్వ అని పేర్కొన్నారు. మనువాదుల కుట్రలకు బలి కాకుండా ఫేక్ వార్తలు నమ్మకుండగా ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై జాగరుకతతో సామరస్యంతో జీవించాలని చెప్పారు. ఇంకా మొహమ్మద్ ప్రవక్త వారు ఇలా తెలిపారని... మానవులంతా ఒకే తల్లి తండ్రి సంతానము కలిసిమెలిసి జీవించాలి. కానీ శత్రువులుగా మారరాదని ఒకరికి ఒకరు సహకరించుకోవాలి. మానవుల మేలుకోసము సంక్షేమం కోసము కృషి చేసేవారే అందరికంటే ఉత్తములు.. అని చెప్పారు. ఏడు రంగులు కలిసి ఉంటేనే ఇంద్రధనస్సుకు అందము. అలాగే భారతదేశంలోని వివిధ రకాల కులాలు, మతాలు ప్రజలు కలిసి మెలిసి ఉంటేనే దేశానికి అందమని ఆయన తెలిపారు. ఈ అందము చెడిపోకుండగా భారతీయులందరూ ఒకరికి ఒకరు రక్షణగా నిలవాలని చెప్పారు. ఈ కార్యక్రమము ఎస్ ఐ ఓ సభ్యుడు అయిన కామర్స్ లెక్చరర్ అబ్దుల్లా దైవ గ్రంథము ఖురాన్ పఠనంతో ప్రారంభించారు. ఈ సమావేశంలో అయ్యప్ప స్వామి భక్తులు, హిందూ ముస్లిం క్రైస్తవ సోదరులు అందరు పాల్గొని భిన్నత్వంలో ఏకత్వంగా చాటి చెప్పారు. అందరూ కలిసిమెలిసి చివరగా సహపంక్తి భోజనాలు చేశారు. కరెంటు లైన్ మెన్ జాకీర్ గారు, ఎంపీజే రాష్ట్ర కార్యదర్శి8 ఎల్ ఎం డి ఖదీర్ భాష గారు కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇమ్రాన్, వెంకటేశు, నజీర్ అహ్మద్, ఉదయ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.. సులోచన దేవి, మల్లన్న గౌడ్ భోజనం ఏర్పాటు చేశారు.

## పది సంవత్సరాలు తెలంగాణ

# ప్రజలకి ఏం చేశారు

**- ఇప్పుడు తెలంగాణ వాదం గుర్తుకొచ్చిందా..**

**- టిపిసిసి ఉపాధ్యక్షురాలు నేరెళ్ల శారదా**



**హైదరాబాద్ :** పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలకి ఏం చేశారు ఇప్పుడు తెలంగాణ వాదం గుర్తుకొచ్చిందా..అని టిపిసిసి ఉపాధ్యక్షురాలు నేరెళ్ల శారద ప్రశ్నించారు.సోమవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ నెలరోజుల నుండి బిఆర్ఎస్ నేతల సంపాదన ఆగిపోయింది అందుకే ఈ విమర్శలు చేస్తున్నారన్నారు.ప్రగతి భవన్ ని ప్రజా భవన్ గా మార్చి ప్రజల సమస్యలు తీరుస్తున్నాం..ఇరిగేషన్ పై కంగారు పడకండి మీకు ముందుంది ముసల పండుగ..మీ అవినీతిని అంతటినీ బయటకు తీస్తాం మన్నారు.మీరు ఎవరికైనా ఆసరా పెన్షన్లు ఇచ్చారా..మిషన్ భగీరథ నీళ్లు ఎక్కడ ఇచ్చారో చెప్పాలి...హరితహారం పేరుతో కోట్ల రూపాయల దండుకున్నారన్నారు.అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసేశారన్నారు.ఎప్పుడైనా పోలీస్ శాఖలో ఆత్మహత్యలు చూసామా ..ఈ పదేళ్లలో ఎంతమంది పోలీసుల ఆత్మహత్య చేసుకున్నారు తెలుసు కదా..మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ..బిఆర్ఎస్ నేతలు ఆటో డ్రైవర్లతో నిరసనలు చేయిస్తున్నారు..యువత గురించి మీరు ఎప్పుడైనా పట్టించుకున్నారా..ఒక్క ఎగ్జామ్ కూడా ప్రోపర్గా కండక్ట్ చేయలేకపోయారు..ఈ పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు..ప్రజలందరికీ 6 గ్యారంటీ స్కీములు అందుతాయన్నారు.

# ప్రజాపాలన అమలుకు కీలక నిర్ణయం

నిర్వహించారు. దరఖాస్తుల ఎంట్రీలో తప్పులు లేకుండా చూడాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. డేటా ఎంట్రీకి ఈ నెలాఖరు వరకు సమయం కావాలని అధికారులు కోరినట్లు తెలుస్తోంది.

### వంద రోజుల్లోనే

డేటా ఎంట్రీ తరువాత కేబినెట్, సబ్ కమిటీలో చర్చించి విధివిధానాలు ఖరారు చేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి అమలు చేస్తామని చెప్పారు. ఫిజికల్ వెరిఫికేషన్ జరుగుతుందని వెల్లడించారు. ఈ నెల 25 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తులు ఆన్ లైన్ లో పొందుపరుస్తామని చెప్పారు. దరఖాస్తు పత్రాలను ఆధార్, రేషన్ లింక్ చేస్తామని వెల్లడించారు. తాము చెప్పిన విధంగా వంద ర్రోజుల్లో హామీలు అమలు చేస్తామని స్పష్టం చేసారు. ఎవరెన్ని విమర్శలు చేసినా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని పొంగులేటి చెప్పుకొచ్చారు.

# బిల్కిస్ బానో కేసులో సుప్రీం సంచలన తీర్పు

రెమిషన్ మంజూరు చేస్తూ గుజరాత్ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు కొట్టి వేసింది. 11 మంది ఖైదీలను విడుదల చేస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బాధితురాలు బిల్కిస్ బానో వేసిన పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఈ మేరకు తీర్పును వెలువరించింది.బిల్కిస్ బానోపై 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో సామూహిక అత్యాచారం చేసిన ఘటనలో జీవిత ఖైదు అనుభవిస్తున్న 11 మంది దోషులను గతేడాది గుజరాత్ ప్రభుత్వం జైలు నుంచి విడుదల చేసింది. వారికి రెమిషన్ మంజూరు చేసిన గుజరాత్ సర్కార్.. వారిని జైలు నుంచి బయటకు విడుదల చేసింది. అయితే ఈ నిర్ణయంపై తీవ్ర మనస్తాపానికి గురైన బాధితురాలు బిల్కిస్ బానో.. ఈ కేసులో దోషులుగా తేలి జీవితఖైదు అనుభవిస్తున్న వారిని జైలు నుంచి విడుదల చేస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.ఈ కేసుకు సంబంధించి పూర్వాపరాలు పరిశీలించిన సుప్రీంకోర్టు గుజరాత్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని బాధితురాలు బిల్కిస్ బానో సవాల్ చేయడం సబబేనని పేర్కొంది. దీంతోపాటు 11 మంది దోషులను విడుదల చేస్తూ గుజరాత్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపట్టింది. ఈ కేసులో దోషులైన 11 మంది ఖైదీలకు రెమిషన్ మంజూరు చేస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీం కోర్టు కొట్టివేసింది. 2002 లో జరిగిన గోద్రా రైలు దహనకాండ తర్వాత గుజరాత్‌లో అల్లర్లు చెలరేగాయి. ఈ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానో 5 నెలల గర్భిణిగా ఉంది. ఆ సమయంలో కొందరు దుండగులు.. గర్భిణీ అని కూడా చూడకుండా బిల్కిస్ బానోపై అతి కిరాతకంగా సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అంతటితో ఆగకుండా చిన్నా పెద్దా తేడా లేకుండా బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని అత్యంత దారుణంగా హత్య చేశారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సీబీఐ ప్రత్యేక కోర్టు 2008 జనవరి 21 వ తేదీన జీవిత ఖైదు విధించింది. అయితే గతేడాది గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆ 11 మంది దోషులకు రెమిషన్ మంజూరు చేస్తూ గుజరాత్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంపై ఎన్నో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే బాధితురాలు బిల్కిస్ బానో ఆ నిర్ణయంపై సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

# టీఎస్పీఎస్సీ కేసులో సిట్ సంచలనం

పేర్కొన్నారు. త్వరలోనే మరిన్ని వివరాలతో మీడియా ముందుకు వస్తామని అడిషనల్ కమిషనర్ తెలిపారు. టీఎస్పీఎస్సీ కేసులో ఇప్పటివరకు 109 మందిని అరెస్ట్ చేశామని, ఈ కేసులో లోతైన దర్యాప్తు జరుగుతోందని, ఇంకా మరికొందరిని అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని స్పష్టం చేశారు.

# దేశ ప్రజల భద్రత కోసమే కొత్త చట్టాలు

మహిళలు నిర్భయంగా ఎప్పుడైనా, ఎక్కడైనా పని చేసేలా పోలీసులు భద్రత కల్పించాలని సూచించారు. అరేబియా సముద్రంలో భారత నౌకాదళానికి చెందిన మెరైన్ కమాండోల ఆపరేషన్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ఎదగాలనే అదే ఆశయంతో పని చేస్తున్నామని ప్రధాని స్పష్టం చేశారు. క్రిమినల్ చట్టాలను మార్చే మూడు బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చింది. క్రిమినల్ చట్టాలను మార్చే మూడు బిల్లులను కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా ఉపసంహరించుకున్నారు.

భారతీయ న్యాయ సంహిత-2023, ది భారతీయ నాగరిక్ సురక్ష సంహిత-2023, భారతీయ సాక్ష్య బిల్లు-2023లను అమిత్ షా లోక్ సభలో ప్రవేశపెట్టారు. హెూం వ్యవహారాల పార్లమెంటరీ కమిటీ సిఫారసులను పొందుపరిచేందుకు, అనేక సవరణలను తీసుకువచ్చేందుకు బదులుగా మార్పులను చేస్తూ కొత్త బిల్లులను తీసుకొచ్చింది. పీనల్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ కొత్త బిల్లుల్లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చేసిన సూచనలను పొందుపరిచారు. కొత్త చట్టాలకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు.

డిజిటల్ సాక్ష్యాలను భద్రపరచడానికి కొత్త సీఆర్పీసీ బిల్లులోని నిబంధనలను కూడా ప్యానెల్ సిఫార్సు చేసింది. అరెస్టు చేసిన 15 రోజులకు మించి పోలీసు కస్టడీని అనుమతించే నిబంధనపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ ఎఫ్ఐఆర్ విధివిధానాలను రాష్ట్రాలకే వదిలేయాలని కూడా సూచించింది. గత నెలలో, హెూం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ వివిధ మార్పులను సూచిస్తూ ప్రతిపాదిత బిల్లులపై తన నివేదికలను సమర్పించింది. ప్రస్తుతం దేశంలో అమలవుతున్న బ్రిటిష్ కాలానికి చెందిన ఇండియన్ పీనల్ కోడ్-ఐపీసీ, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్-సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ చట్టాలను మార్చేసింది. వాటి స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్యం చట్టం తీసుకువచ్చింది. కొత్త చట్టాల్లో కేంద్రం పలు కీలక మార్పులు చేసింది. ఇందులో తీవ్రవాద నిర్వచనాన్ని సైతం మార్చింది. ఆర్థిక అంశాల్లో జరిగే నేరాలను కూడా తీవ్రవాదంగా పరిగణిస్తూ మార్పు చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# గీత దాటితే వేటే

ఫిర్యాదు చేశారు. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు రూరల్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, తాడికొండ ఎమ్మెల్యే శ్రీదేవి గతంలో పార్టీని ధిక్కరించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారు పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటేశారని సజ్జల ఆరోపించారు. అప్పట్లో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లుగా ప్రకటించారు. కనీ అప్పట్లో అనర్హతా వేట వేయలేదు. అప్పట్లో అనర్హతా వేటు వేస్తే ఉపఎన్నికలు వస్తాయనో.. లేకపోతే సాంకేతికంగా అనర్హతా వేటు చెల్లదన్న అనుమానం కారణంగానో లైట్ తీసుకున్నారని చెబుతున్నారు. ఇప్పుడు ఆ నలుగురిపై అనర్హతా వేటు వేయలని స్పీకర్ కు ఫిర్యాదు చేశారు

.అయితే ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హతా వేట వేయాలంటే స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. ఆ నిబంధనల ప్రకారం ఎమ్మెల్యేలపై వేటు వేయలేరన్న అభిప్రాయం ఉంది. అదే సమయంలో ఈ నలుగురిపైనే ఎందుకని టీడీపీ నుంచి వైసీపీలో చేరిన నలుగురు ఎమ్మెల్యేలు నేరుగా వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొంటూ వచ్చే ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యారని చెబుతున్నారు. మరి వారిపై ఎందుకు అనర్హతా వేటు వేయరని ప్రశ్నలు వస్తాయి. అయితే ఇప్పుడు ఆ నలుగురి గురించి పక్కన పెట్టి వైసీపీని ధిక్కరించిన వారిపైనే అనర్హతా వేటుకు సిఫారసు చేసినట్లుగా తెలుస్తోంది. ఇటీవల ఇద్దరు ఎమ్మెల్సీలు పార్టీ ఫిరాయించారు.

శాసనసభ్యలు కోటాలో ఎన్నికయిన వంశీకృష్ణ యాదవ్ తో పాటు సి. రామచంద్రయ్య కూడా పార్టీని వీడారు. ఒకరు జనసేనలో మరొకరు టీడీపీలో చేరిపోయారు. వారికి తలా మూడేళ్ల వరకూ పదవి కాలం ఉంది.

వీరిపైనా అనర్హతా వేటు వేయాలని మండలి చైర్మన్ కు వైసీపీ ఫిర్యాదు చేసింది.ఎమ్మెల్యేపై అనర్హతా వేటు వేసినా వేయకపోయినా ఒకటే. ఎందుకంటే మరో నెలన్నర రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తుంది కాబట్టి ఆ ఎమ్మెల్యేలకు పోయేదేమీ ఉండదు. అయితే ఎమ్మెల్సీలపై అనర్హతా వేటు వేస్తే ఉపఎన్నికలు వస్తాయి. అవి కొత్త అసెంబ్లీ ఏర్పడిన తర్వాతనే వచ్చే అవకాశం ఉంది. అదే జరిగితే వచ్చే ఎన్నికల్లో వచ్చే ఫలితాలను బట్టి ఆ సీట్లను భర్త చేయాల్సి ఉంటుంది.

# బీఆర్ఎస్‌లో ఏం జరుగుతుంది.?

పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పుడు ఈ విషయమే గులాబీ బాస్ కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది.

### లోక్‌సభ ఎన్నికలపై ఓటమి ప్రభావం లేకుండా

అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన మూడు నెలలకే లోక్‌సభ ఎన్నికలు రాబోతున్నాయి. మరో 40 రోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ ఇప్పటికే ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి. దీంతో అప్రమత్తమైన గులాబీ పార్టీ కూడా అసెంబ్లీ ఎన్నికల్లో పోయిన పరువును లోక్‌సభ ఎన్నికల్లో నిలబెట్టుకోవాలని భావిస్తోంది. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల ప్రభావం వచ్చే లోక్‌సభ ఎన్నికలపై పడకుండా ఉండేందుకు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమీక్షలు నిర్వహిస్తున్నారు. నిరాశలో ఉన్న గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే ప్రయత్నం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన తప్పులను, చేసిన పొరపాట్లను ఒప్పుకుంటున్నారు. లోక్‌సభ ఎన్నికలకు కార్యోన్ముఖులను చేస్తున్నారు.

### కేసీఆర్ ఇంట్లో ఎన్నికల చిచ్చు

ఒక్క ఓటమి బీఆర్ఎస్‌కు అనేక సమస్యలు సృష్టించడంతో పాటు కేసీఆర్ కుటుంబంలోనే చిచ్చురేపాయని గులాబీ భవన్‌లో గుసగుసలు వినిపిస్తుండగా పార్టీ కేడర్‌లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే మాజీ మంత్రి హరీశ్‌రావు రెండు రోజుల క్రితం తెలంగాణ భవన్‌లో కీలక ప్రకటన చేశారు. కేసీఆర్ వేగంగా కోలుకుంటున్నారని, ఫిబ్రవరి నుంచి తెలంగాణ భవన్‌కు వస్తారని, పార్టీ వ్యవహారాలన్నీ స్వయంగా ఆయనే చూసుకుంటారని, జిల్లాల పర్యటనలు కూడా చేస్తారని వెల్లడించారు. అంటే కేటీఆర్‌ను ఇక పక్కకు పెడతారా అన్న చర్చ జరుగుతోంది.

### పార్టీని పట్టించుకోని గులాబీ బాస్

ఇదిలా ఉంటే కేసీఆర్ పార్టీ గురించి పట్టించుకోవడం ఎప్పుడో మానేశారు. మొత్తం కేటీఆర్‌కే అప్పగించారు. ఈ క్రమంలో హరీశ్‌రావు కేసీఆరే పార్టీ వ్యవహారాలు చూసుకుంటారని ప్రకటన చేయడం కేసీఆర్ కుటుంబంలో గొడవలు మొదలయ్యాయని జరుగుతున్న ప్రచారానికి బలం చేకూరుస్తుంది. ఇప్పటికే కేసీఆర్ ఎంపీగా పోటీ చేయాలని డిసైడ్ అయ్యారు. ఈ క్రమంలో కేటీఆర్ కూడా లోక్‌సభ బరిలో నిలవాలని భావిస్తు సంకేతాలు ఇస్తున్నారు. ఇక కవిత ఎలాగు ఎం.పి గా పోటీకి సిద్ధమవుతోంది. దీంతో కుటుంబంలో ముగ్గురికి ముగ్గురు లోక్‌సభ పైనే గురిపెట్టినట్లు తెలుస్తోంది.

### ఎందుకీ లీక్‌లు

వాస్తవానికి ముగ్గురు రాష్ట్ర రాజకీయాలను విడిచే అవకాశం ఉండదు. కానీ, కేటీఆర్ ఎందుకు లీక్ ఇచ్చారన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇప్పటి వరకు కేటీఆర్ పార్టీ రాష్ట్ర వ్యవహారాలు చూసుకుంటున్నారు. కవిత జాతీయ రాజకీయాలపై ఫోక్ చేస్తున్నారు. కానీ, ఇప్పుడు కేటీఆర్ అనూహ్యంగా లోక్‌సభ బరిలో ఉంటానని లీక్ ఇవ్వడం, ఇదే సమయంలో కేసీఆర్ పార్టీ వ్యవహారాలు చూసుకునేందుకు వస్తారని హరీశ్‌రావు ప్రకటించడం బీఆర్ఎస్ భవన్‌లో చర్చకు దారితీశాయి. కేసీఆర్ కుటుంబంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై గొడవ జరుగుతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

# పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలే లక్ష్యం

రెడీ అవుతున్నారు. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టగానే... ఇంద్రవెల్లిలో భారీ సభ నిర్వహించారు రేవంత్ రెడ్డి. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో ఇంద్రవెల్లిలోనే మొదటి బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు.

### ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటా

ఇంద్రవెల్లిలో అమరుల స్మారక స్మృతి వనం కోసం శంఖుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదిలాబాద్ నేతలకు సూచించారు. ఇంద్రవెల్లి అమరుల కుటుంబాలను గుర్తించి ఆదుకుంటామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి బాధ్యతలను ఉమ్మడి జిల్లాల ఇంచార్జి మంత్రులకు అప్పగించారు. సంక్షేమం, అభివృద్ధిలో అందరూ భాగస్వాములేనని భరోసా ఇచ్చారు. గత ముఖ్యమంత్రిలా వ్యవహరించబోనన్న ఆయన, ఈ నెల 26 తర్వాత అందరి ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వారానికి మూడు రోజులు సాయంత్రం 4 నుంచి 6 వరకు సచివాలయంలో ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటానన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

# 35 శాతం ఓట్లు 10 లోక్‌సభ సీట్లు

లక్ష్యంగా ఇవాళ సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర ఇన్‌ఛార్జులు సునీల్ బన్సల్, తరుణ్ చుగ్, అరవింద్ మీనన్‌తోపాటు నేతలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, డీకే అరుణ, ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. మెజారిటీ సీట్లలో గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక, పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలు చర్చించారు. సంస్థాగతంగా పార్టీలో మార్పులు చేర్పులపైనా చర్చలు జరిపారు. పార్టీ శాసనసభాపక్ష నేత ఎంపికపైనా సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ఎవరిని నియమించాలనేది ఇంకా క్లారిటీ రాలేదని తెలుస్తోంది. నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని నియమిస్తారని ప్రచారం జరుగుతున్నా ఇంకా నిర్ణయం తీసుకోలేదు. మరో వైపు పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన పలువురు నేతలు కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని అనేక మంది పరిపాలించారని ప్రతి ఒక్కరి మీద ఏదో ఒక అవినీతి మరక ఉందని, కానీ పదేళ్లుగా నరేంద్రమోదీ పాలనలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదని స్పష్టం చేశారు. ప్రజలు స్థిరమైన ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని కిషన్రెడ్డి తెలిపారు. కుటుంబ పార్టీలు, అవినీతి పార్టీలు కలిసి కాంగ్రెస్ నేతృత్వంలో ఫ్రంట్ ఏర్పాటు చేశాయని ఎద్దేవా చేశారు. అన్ని వర్గాల, ప్రాంతాల ప్రజలు నరేంద్ర మోదీ మరోసారి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ సర్వేలన్నీ కూడా నరేంద్ర మోడీకి ఎవరూ పోటీకి దరిదాపుల్లో లేరని స్పష్టం చేశాయన్నారు. దేశంలో ఉగ్రవాదం, మతకల్లోలాను మోది అరికట్టారని ఆయన అన్నారు. దేశాన్ని అనేక మంది పరిపాలించారు ప్రతి ఒక్కరి మీద ఏదో ఒక్క అవినీతి మరక అని ఆయన వ్యాఖ్యానించారు. పదేళ్లుగా నరేంద్ర మోడీ పాలనలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదన్నారు కిషన్ రెడ్డి. ఎక్కడ చూసినా నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని కావాలని చర్చ జరుగుతోందని, ఫ్రంట్ ల పేరుతో మోడీ నీ దించాలని కుట్ర చేస్తున్నారన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. అయోధ్యలో జరగనున్న రామ మందిర ప్రాణ ప్రతిష్ట లో తెలంగాణ ప్రజలూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. అయోధ్య ఆలయ కార్యక్రమాలకు బీజేపీకి సంబంధం లేదని అది ప్రజలందరికీ సంబంధించినదన్నారు.

# వైపీసీ పాలనలో విచ్చలవిడిగా గంజాయి

రేప్ జరిగితే నేటికీ నిందితున్ని పట్టుకోలేదు. సీఎం ఇంటికి దగ్గరలో మద్యం మత్తులో ఉన్మాది అంధురాలిని హత్యచేస్తే చర్యల్లేవు. చంద్రగిరిలో 9వ తరగతి అమ్మాయి గంజాయికి బానిసైంది. చోడవరంలో ఏడో తరగతి విద్యార్థులు స్కూలులో మద్యం తాగారు. వీడియో తీసిన వ్యక్తిపై దాడికి పాల్పడ్డారు. విచ్చలవిడి గంజాయి, డ్రగ్స్, మద్యం విషాదాలు చూసి ఆవేదనతో కట్టడి చేయాలని ప్రభుత్వాన్ని కోరాను, లేఖలు రాశాను. కనీస చర్యలు తీసుకుపోగా టీడీపీ కార్యాలయంపైనే దాడులు చేశారు. పిల్లలు, యువత బంగారు భవిష్యత్తు నాశనం కావడం చూసి ఆందోళనతో ప్రధానికి లేఖ రాశాను. కేంద్రానికి వినతులు పంపాను. గవర్నర్‌ని కలిసి వివరించాను. గంజాయి, మద్యం, డ్రగ్స్, అసాంఘిక కార్యకలాపాల నుంచి పిల్లల్ని కాపాడే వరకూ పోరాడుతూనే ఉంటా. దండుపాళ్యం వైసీపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. ఈ మహమ్మారిపై ప్రతిపక్షంగా ఉంటూనే రాజీ లేని పోరాటం చేస్తున్నాం. టీడీపీ - జనసేన ప్రభుత్వం వచ్చాక డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతాం. డ్రగ్స్ రహిత ఏపీ కోసం మనమంతా కలిసి యుద్ధం చేద్దాం' అని పిలుపునిచ్చారు.

### అనంతపురం ఘటనపై

అనంతపురం జిల్లాలో ఓ వ్యక్తిని పోలీసులు నగ్నంగా ఊరేగించిన ఘటనపై లోకేశ్ స్పందించారు. వైసీపీ ఆదేశాలతో కొందరు పోలీసులు వ్యవహరిస్తోన్న తీరుతో ప్రజాస్వామ్యం సిగ్గు పడుతోందన్నారు. 'రాక్షస రాజులు కూడా సైకో జగన్‌లాంటి దుర్మార్గ చర్యలకు పాల్పడలేదు. అనంతపురం జిల్లా విడపనకల్లు మండలం చీకులగురిలో వైసీపీ జెండాను కాల్చేశారనే ఆరోపణలపై టీడీపీ కార్యకర్త బీసీ బోయ సామాజికవర్గానికి చెందిన చంద్రమోహన్ ని అరెస్టు చేసిన పోలీసులు, నగ్నంగా కొడుతూ ఊరేగించిన ఘోరం చూశాక నా గుండె చెదిరిపోయింది. సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరించిన మీరు ప్రజాధనం జీతంగా తీసుకునే పోలీసులా.? లేక జగన్ కిరాయి సైన్యమా? పార్టీ జెండా అంత పవిత్రమైనదా! జాతీయ జెండా పెడతామనడం నేరమా? మా టీడీపీ సైనికుడిని నగ్నంగా ఊరేగించారు, పక్కటెముకలు విరగ్గొట్టారు. మీరు చేసిన చర్యలకు చట్టబద్ధమైన శిక్ష అనుభవించేందుకు సిద్ధంగా ఉండండి.' అంటూ ట్వీట్ చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి' జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ



ములుగు(ప్రశ్న న్యూస్) కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) పి.శ్రీజ , అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణుగోపాల్ తో కలసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణి లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణిలో మొత్తం (23) దరఖాస్తులు రాగా, అందులో (10) రెవెన్యూ, (04) ఉద్యోగాలు , (09) ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించ రాదని వాటి పరిష్కారం దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంటర్మీడియట్ చదువుకునే విద్యార్థులకు ఎంసెట్ పరీక్ష కోసం శిక్షణ శిక్షణ తరగతులు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కన్నాయిగూడెం, వెంకటాపురం మండలాలలో జూనియర్ కళాశాల కోసం తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ములుగు జిల్లాలో నిరుద్యోగ యువత కోసం వివిధ ప్రముఖ కంపెనీలతో సంప్రదించి మెగా జాబ్ మేళాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్ష ఫలితాలను మెరుగైన ర్యాంకులను సాధించే విధంగా ప్రత్యేక తరగుతులు నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో డి ఈ ఎలక్ట్రిసిటీ నాగేశ్వరరావు, సిపిఓ ప్రకాష్, పశు వైద్య అధికారి విజయభాస్కర్, బీసీ సంక్షేమ అధికారి లక్ష్మన్, ఇంటర్మీడియట్ విద్య అధికారి వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులు 13 లోగా డిజిటలైజేషన్ పూర్తి చేస్తాం

**- ధర్పల్లి మండలంలో 13,200 దరఖాస్తులు వచ్చాయి**



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీల పథకం దరఖాస్తులు 28వ తేదీ నుండి ఆరో తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించి వాటిని మండల అభివృద్ధి కార్యాలయంలో భద్రపరిచి 5వ తేదీ నుండి ఆన్లైన్లో అప్లోడ్ చేయడానికి సంక్రాంతి కి ఒకరోజు ముందుగానే కంప్లీట్ చేస్తామని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రాజేష్, కార్యదర్శులు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, మీసేవ సెంటర్ వాళ్ళు పాల్గొన్నారు. వారికి 38 లాగిన్లు తీసుకొని 50 మంది రెండు షిఫ్టులుగా పనిచేస్తున్నారు. కచ్చితంగా అంచనా ప్రకారం 13వ తేదీ వరకు పూర్తి చేస్తాం మన మండల్ లో 13,200 దరఖాస్తులు వచ్చిన వాటిని కూడా పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ఆయన వెంట ఎంపీ ఓ రాజేష్ కూడా పనుల బాధ్యతలు తీసుకొని ఎట్టి పరిస్థితుల్లో ఆన్లైన్ తొందరగా పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిస్తాం అని ఆయన అన్నారు. ఇందులో కోసమేరుపు ఏమిటంటే ప్రజాపాలన దరఖాస్తులలో ప్రతి ఒక్కరూ తమకున్న సమస్యలను ఏకరు పెట్టుకున్నారు అధికారుల ముందట కానీ ఒక దరఖాస్తు మాత్రం తనకు ఏ మాత్రం సొంతం కాని పనులు మా ఊరి సమస్యలు తీర్చాలంటూ ముఖ్యమంత్రి నుంచి గ్రామ కార్యదర్శి వరకు వినతిపత్రం ఒకటి ప్రత్యేకంగా తయారు చేసి ఆ క్యూ లైన్ లో కూర్చుని అక్కడ కౌంటర్లు ఇవ్వడం జరిగింది ఇలాంటి వ్యక్తులు తనకోసం కాకుండా తన సమాజం కోసం పట్టించుకోవడం చాలా గొప్పగా అనిపిస్తుంది.

# రాముడి పాదాల వద్ద ఉన్న అక్షింతలు ప్రతి గడపగడపకు



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో అయోధ్య రామ మందిరం నిర్మాణంలో భాగంగా అందులో విగ్రహ ప్రతిష్ట ఈనెల 22న జరగనుంది ఆ కార్యక్రమంలో ప్రతి హిందూ భాగస్వామ్యం ఉండాలని అయోధ్య నుంచి అక్షింతలు, ఫోటో పంపించడం జరిగింది ప్రతి రాష్ట్రం కు, ప్రతి జిల్లాకు, ప్రతి మండల్ కు, ప్రతి గ్రామం కు, ప్రతి ఇంటికి, చేరేలాగా కార్యక్రమం రూపొందించి దశలవారీగా అక్షింతల పంపిణీ జరుపుతున్నారు. అందులో భాగంగా ధర్పల్లిలో ఉదయం హిందు బంధువులు ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వామ్యమై జై జై రామ అయోధ్య రామ, జైశ్రీరామ్ అంటూ కురుమ యాదవ సంఘం వారి డోలు తాళాలు తప్పట్లతో ప్రతి ఇంటి తిరుగుతూ పంచుతున్నారు. కొన్ని గ్రూపులుగా ఏర్పడి ఏ కులం వాళ్ళు ఆ కులం వారికి అక్షింతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లోలం గంగారెడ్డి, మహిపాల్ యాదవ్, దాసు, కర్క గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# గురుకుల పాఠశాలలలో 5వ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తుల స్వీకరణ



జగిత్యాల(ప్రశ్న న్యూస్) 2024-25 విద్యా సంవత్సరం గాను తెలంగాణ ప్రభుత్వం జగిత్యాల జిల్లా లోని ఎస్సీ ఎస్టీ .బిసి, జనరల్ గురుకుల పాఠశాలలలో 5 వ తరగతి లో ప్రవేశం కు ఆన్ లైన్ లో దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల, కళాశాల, మేడిపల్లి ప్రధానచార్యులు, జిల్లా సమన్వయ అధికారి పి. వెంకటేశ్వర్ రావు సోమవారం పత్రిక ప్రకటనలో తేలిపారు. ఈ మేరకు ఈ సంవత్సరం చదువుతున్న ఎస్సి, ఎస్టీ, బిసి, జనరల్ విద్యార్థులు అర్హులని తేలిపారు. వంద రూపాయల పరీక్ష రుసుం ఆన్ లైన్ లో చెల్లించి జనవరి 20వ తేదీ వరకు ధరకాస్తు చేసుకోవచ్చని వివరించారు. ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విజయ్ దేవరకొండ..రష్మికల పెళ్లి

## మరోమారు జోరుగా పుకార్లు..షికారు



చిత్రరంగంలో పుకార్లు సమజమే. కొన్ని పుకార్లు అప్పుడప్పుడూ నిజం అవుతుంటాయి. అయితే కొన్నిసార్లు వీటిని తట్టుకోవడం కూడా కష్టమే.

టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. ఇటీవలే విజయ్ దేవరకొండ ఖుషి సినిమాతో ప్రేక్షకుల ముందుకురాగా.. రష్మిక యానిమల్‌తో ఏకంగా బ్లాక్ బస్టర్‌నే ఖాతాలో వేసుకుంది. అయితే ఈ ఇద్దరూ గతకొంత కాలంగా వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్ళి కూడా చేసుకుంటారని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనికి తోడు అప్పుడప్పుడు వీరిద్దరూ కలిసి ఒకే లోకేషన్‌లో దిగిన ఫోటోలను వేర్వేరుగా ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ ఆ వార్తలకు మరింత బలం చేకూర్చుతున్నారు. ఇదిలావుంటే.. వీరికి సంబధించిన మరో న్యూస్ తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇంతకీ ఆ విషయం ఏంటంటే.. ఈ టాలీవుడ్ స్టార్స్ త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారట. పెళ్లికి సంబంధించిన ఏర్పాట్లు కూడా స్టార్ట్ అయినట్లు సమాచారం.

ఇక ఫిబ్రవరి రెండవ వారంలో ఇద్దరూ తమ ఎంగేజ్‌మెంట్‌కు సంబంధించిన వార్తను అధికారికంగా ప్రకటించనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇక ఇది చూసిన అభిమానులు ఇది ఫేక్ న్యూస్ అని అంటుడగా.. మరికొందరు వీరిద్దరి జోడి బాగుంటుందని, క్యూట్ పెయిర్ అని కామెంట్స్ చేస్తున్నారు.

## వ్యూహం విచారణ


# నేటికి వాయిదా




ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో రూపొందిన 'వ్యూహం' సినిమా విడుదలపై విచారణను తెలంగాణ హైకోర్టు మంగళవారానికి వాయిదా వేసింది. ఈ సినిమాపై చిత్ర నిర్మాత దాసరి కిరణ్ కుమార్ వేసిన పిటిషన్ ను హైకోర్టు ఈరోజు విచారించింది. ఈ సందర్భంగా సినిమా సెన్సార్ సర్టిఫికెట్ తో పాటు రికార్డ్స్ ను కోర్టుకు సెన్సార్ బోర్డు సమర్పించింది. అయితే సెన్సార్ బోర్డు ఇచ్చిన రికార్డులను చూసిన అనంతరం విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది.

## పవన్ కళ్యాణ్ ఓజి చిత్రంపై

# పుకార్లు అబద్ధం



పవన్‌కల్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో డి.వి.వి దానయ్య నిర్మిస్తోన్న 'ఓజీ' చిత్రంపై వస్తున్న పుకార్లను నిర్మాణ సంస్థ ఖండించింది. సినిమా నిర్మాణ బాధ్యతలు వేరే ప్రొడక్షన్ హౌస్ చేతికి వెళ్లాయంటూ జరుగుతున్న ప్రచారంపై చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ స్పందించింది. 'ఓజీ' మా సినిమా. ఎప్పటికీ మాదే. ఈ సినిమా ఎలా ఉండబోతుందో మాకు స్పష్టత ఉంది. ఆ దిశగా ముందుకు సాగుతున్నాం. ఆకలితో ఉన్న చిరుత దేనిని వదిలిపెట్టదు' అని ట్వీట్ చేసింది. జపాన్, ముంబై బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతోంది. పవన్ సరసన ప్రియాంకా ఆరుల్ మోహన్ కథానాయికగా కనిపించనున్నారు. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పవన రాజకీయాలతో బిజీగా ఉండటం వల్ల షూటింగ్ కాస్త ఆలస్యమవుతోంది. ఇప్పటికే 60 శాతం చిత్రీకరణ పూర్తైనట్లు సమాచారం. గత ఏడాది హంగ్రి చీతా పేరుతో విడుదల చేసిన గ్లింప్స్ ఎంతగా ఆదరణ పొందిందో తెలిసిందే!

## నేడు గుంటూరుకారం

# ప్రీరిలీజ్ వేడుకలు





గత రెండ్రోజులుగా నిరుత్సాహంలో ఉన్న మహేష్ అభిమానులకు 'గుంటూరు కారం'మేకర్స్ శుభవార్త చెప్పారు. ఈ నెల 12న సంక్రాంతి కానుకగా విడుదల కానున్న ఈ చిత్రంలో ప్రీ రిలీజ్ వేడుక ఆరో తేదీన హైదరాబాద్‌లో జరగాల్సి ఉంది. కానీ పోలీస్ అనుమతులు, సెక్యూరిటీ కారణాల వల్ల వాయిదా పడింది. మరో రోజు హైదరాబాద్‌లోనే నిర్వహించాలని ప్రయత్నాలు చేశారు. కానీ తెలంగాణ ప్రభుత్వం నుంచి అనుమతి దక్కలేదు. దాంతో ఇప్పుడీ భారీ ఈవెంట్ గుంటూరులో చేయాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని నిర్మాత నాగవంశీ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. మంగళవారం గుంటూరు, నంబూరు క్రాస్ రోడ్స్ సమీపంలోని బహిరంగ ప్రాంగణంలో ఈ వేడుక నిర్వహించనున్నారు. రెండ్రోజుల క్రితం జరగాల్సిన ఈవెంట్ పోస్ట్‌పోన కావడంతో నిరుత్సాహపడిన అభిమానుల్లో ఈ వార్తతో ఉత్సహం రెట్టింపు అయింది.

త్రివిక్రమ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శ్రీలీల, మీనాక్షి చౌదరి నాయికలు. ప్రకాష్ రాజ్ , జగపతిబాబు, రమ్యకృష్ణ, ఈశ్వరీరావు కీలక పాత్రధారులు. తమన్ సంగీతం అందించారు. హారికా అండ్ హాసిని క్రియేషన్స పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించారు. సోమవారం విడుదలైన ట్రైలర్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే!

## హనుమాన్ వసూళ్లలో

# 5 చొప్పున అయోధ్యకే




చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయే ఘట్టం అయోధ్య రామమందిర నిర్మాణం. అటువంటి గొప్ప ఆలయ ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉందని నటుడు చిరంజీవి అన్నారు. ఈ నెల 22న కుటుంబ సమేతంగా రామ మందిర ప్రారంభోత్సవానికి అయోధ్య వెళ్తున్నాను. ఈ 'హను-మాన్' సినిమాకు అమ్ముడుపోయిన ప్రతి టికెట్ నుంచి అయిదు రూపాయలు అయోధ్య రామమందిరానికి కానుకగా ఇవ్వనున్నట్టు నిర్మాత ప్రకటించారు. ఇది నిజంగా హర్షణీయం' అని చిరంజీవి అన్నారు. తేజ సజ్జా హీరోగా ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో కె.నిరంజన్‌రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి చిరంజీవి అతిథిగా విచ్చేసి మాట్లాడారు. 'అమ్మానాన్నల తర్వాత నేను అమితంగా ఆరాధించే దైవం హనుమాన్. ఇది ఆయన నేపథ్యంతో కూడిన సినిమా కావడం నేను రావడానికి తొలి కారణమైతే, నా ముందు డైపర్‌లు వేసుకునే స్థాయినుంచి డయాస్ ఎక్కి మాట్లాడే స్థాయికి వచ్చిన తేజా ఇందులో హీరో కావడం మరొక కారణం. దర్శకుడు ప్రశాంత్‌వర్మ ఇంకో కారణం. హనుమ అంటే ఒక ఇన్‌స్పైరింగ్ పర్సనాలిటీ. థియేటర్లు తక్కువగా దొరికినా పర్లేదు. ఇది పరీక్షా సమయం. కంటెంట్ బావుంటే విజయాన్ని ఎవరూ ఆపలేరు' అని చిరంజీవి అన్నారు. 'చిరంజీవిగారునా జీవితంలో లేకపోతే నేను ఇక్కడ ఉండేవాడ్ని కాదు. నన్ను హీరోగా నిలబెట్టిన ప్రశాంత్‌వర్మ ఈ సినిమాతో నన్ను సూపర్‌హీరోని చేశాడు. రామ్‌చరణ్‌కి రాజమౌళీ, రవితేజకు పూరీజగన్నాథ్, ఈ తేజాకు ప్రశాంత్‌వర్మ అని సగర్వంగా చెబుతున్నా. నేను ఉత్సవవిగ్రహాన్ని మాత్రమే. మూలవిరాట్ ప్రశాంత్‌వర్మ..' అని హీరో తేజా అన్నారు. 'సినిమా తీయడం పెద్ద యుద్ధం. ఈ యుధంలో నేను వాడిన ఆయుధం తేజా. అందరూ కష్టపడి పనిచేశారు. ఇది హనుమంతులవారి కథ కాదు. ఒక సామాన్యుడికి ఆంజనేయ శక్తులొస్తే ధర్మంకోసం ఎలా పోరాడాడు అనేది ఈ కథ' అని దర్శకుడు ప్రశాంత్ వర్మ చెప్పారు. ఇంకా నిర్మాత నిరంజన్‌రెడ్డి, వరలక్ష్మి శరత్‌కుమార్, అమృత అయ్యర్, తదితరులు మాట్లాడారు.

# అల్లం... నువ్వు అవసరమా?





తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ

**అల్లం వస్తానంటున్నాడు...అల్లకల్లోలం చేస్తానంటున్నాడు.. ప్రభుత్వంతో మాట్లాడి జర్నలిస్టులందరికీ ఇండ్లు ఇప్పిస్తానంటున్నాడు. అయ్యో! జర్నలిస్టుల కాలుకు ముల్లు గుచ్చుకుంటే పంటితో తీస్తానంటున్నాడు...మీకు వినబడుతుందా.? చెప్పేది అర్థమౌతుందా.?**

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** మొనగాడు వస్తాడట...పాపం పదేళ్లాయే కుంభకర్ణులా నిద్రపాయే... నిజమే అల్లం నిద్రలేచి ఉద్యమం చేసే సమయమొచ్చింది. పోరాట వీరుడు నిద్రలేచాడు... జయజయ ద్వానాలు వినిపించాలే... ఇక తెలంగాణ మొత్తం తిరుగుతాడట. తెలంగాణ జర్నలిస్టు సమాజాన్ని ఏకం చేస్తాడట. కాంగ్రెస్ ప్రభుత్వం గుండెల్లో నిద్రపోతాట...ఇక మామూలుగా వుండదు. అల్లం రంగంలోకి దిగాడంటే కాంగ్రెస్ ప్రభుత్వం గజగజ వణికిపోవాలే...అల్లానికి బయపడి కాంగ్రెస్ ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టాలే... బీఆర్ఎస్ ప్రభుత్వం పోగానే వెంటనే అయ్యాకు మెలకువొచ్చింది. అరెరే పెద్ద చిక్కు సమస్యే వచ్చిపడిందే...అల్లం నారాయణకు పదేళ్ల తర్వాత ప్రభుత్వంతో కొట్లాడాలే అంటున్నడు...ఇంతకీ ఏ ప్రభుత్వంతో కొట్లాడాలనుకుంటున్నాడో సోయి వచ్చిందా.? ఇప్పుడు తెలంగాణలో వున్న ప్రభుత్వం ఏమిటో ఎవరైనా చెప్పారా.? అలా ఊరికే వదిలేయకండి రా బాబు. ఎవరికైనా చూపించండి రా! లేకుంటే జర్నలిస్టుల సమస్యలు తీర్చాలే..రిపోర్టర్లకు ఇండ్లిప్పియ్యాలే...ఆరోగ్య భద్రత కార్డులిప్పియ్యాలే! ఉద్యోగ భద్రత కల్పించాలే...అందరికీ అక్రిడిటేషన్లు ఇయ్యాలే.? ఎటు పోయింది నా సమాజం... నేనెక్కడున్నాను అని పెన్ను పేపర్ ఎప్పుడో వదిలేసి, ఇప్పుడు కత్తి, డాలు పట్టుకొని వస్తున్నానంటున్నాడు ఇక అది వినే ఓపిక తెలంగాణ జర్నలిస్టు సమాజానికి లేదు.. అల్లంను తరిమేందుకు తెలంగాణ జర్నలిస్టు సమాజం మొత్తం బయలు దేరుతుంది ..చెప్పడానికి అల్లానికి లేకపోయినా, మనకు కొంచెమైనా ఉండాలి కదా. నమ్మి నానపోస్తే పుచ్చి బుర్రలైనట్లు కనీసం పదేళ్లలో ఒక్క రోజైనా, ఒక్క పూటైనా, కనీసం ఒక్క క్షణమైనా జర్నలిస్టుల బాగోగులు పట్టించుకున్నావా.? పదవి వుంటే చాలనుకున్నావు. పరపతి వుంటే చాలనుకున్నావు. కుర్చీ ఎక్కడ జారిపోతుందో అని పట్టుకొని వేళాడావు. జర్నలిస్టుల పేరు చెప్పి పదేళ్లు పబ్బం గడుపుకొని, నంగనాచి ముచ్చట్లు మళ్ల చెబుతానని వస్తున్నావా.? దళిత జర్నలిస్టులకు శిక్షణా తరగతులు అని పెట్టి మూడు రోజుల పాటు జర్నలిస్టుల కడుపు మాడ్చినావు. ఏ మొహం పెట్టుకొని మళ్ళీ నేను జర్నలిస్టునని వస్తున్నావు. నువ్వా జర్నలిస్టుల సంక్షేమం కోరేది. జర్నలిస్టుల రక్తమాంసాలు అమ్ముకుతినే రకం నువ్వు. జర్నలిస్టుల రక్తం తాగిన నువ్వు. కరోనా సమయంలో జర్నలిస్టులు పిట్టల్లా రాలిపోతుంటే అయ్యో! అన్న పాపానపోలేని పాశానం నువ్వు. జర్నలిస్టులను అడ్డా కూలీలతో, ట్రక్ డ్రైవర్లతో పోల్చి ప్రమాద భీమా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటిస్తే ప్రశ్నించలేదు. నువ్వా ఒక జర్నలిస్టువా.? హక్కుల పోరాటం చేస్తావా.? పదేళ్లు కుర్చీలో జర్నలిస్టుల సమస్యలు చూడని కబోదివి నువ్వు. నిన్ను తిట్టడానికి తిట్లు కూడా సిగ్గుపడతాయి. ఇంకా నేను జర్నలిస్టును, నాయకుడిని చెప్పుకోకు, అక్షరాలు సిగ్గుపడతాయి. పత్రికలు కన్నీళ్లు పెట్టుకుంటాయి.

# జిహెచ్ఎంసి పరిధిలో మళ్ళీ ప్రారంభమైన ప్రజావాణి

**- అధికారులు ప్రజల సమస్యలు తీర్చేయునా**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం జి హెచ్ ఏం సి జోనల్,సర్కిల్ ఆఫీస్ లలో నేటి నుంచి ప్రజావాణి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని జి హెచ్ ఎమ్ సి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఎల్ బి నగర్ జోనల్ కమిషనర్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వెల్లడించారు.ప్రజల నుంచి పిర్యాదులను స్వీకరించిన మేయర్,కరోనా కారణం గా నిలిచి పోయిన ప్రజావాణి కార్యక్రమం రెండేళ్లు తరువాత మళ్ళీ ప్రారంభించామని,జి హెచ్ ఎమ్ సి పరిధి లోని 6 జోన్లు, 30 సర్కిల్ ఆఫీస్ లలో ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్న 1గంట వరకు ప్రజావాణి జరుగుతుంది తెలిపారు.ప్రజల సమస్యలు ఎక్కడిక్కడ పరిష్కారం చేసేందుకే ప్రజావాణి కార్యక్రమం అని, జి హెచ్ ఎమ్ సి హెడ్ ఆఫీస్ లో ఈ నెల 22 నుంచి ప్రజావాణి నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# ఎఫ్‌సిఐకి బియ్యం పంపిణీని త్వరగా చేపట్టాలి

**- ఈ నెల 31వ తేదీలోగా లక్ష్యం పూర్తి చేయాలి.**

**- పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపుపై చర్యలు**

**- కలెక్టర్లు, పౌర సరఫరాల అధికారులతో మంత్రి, సీఎస్ వీడియో కాన్ఫరెన్స్.**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఈ నెలాఖరులోపు భారత ఆహార సంస్థకు బియ్యం పంపిణీని వేగవంతం చేయాలని పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌర సరఫరాల కమిషనర్ డిఎస్ చౌహాన్, ఇతర అధికారులతో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల సంస్థ, ఎఫ్‌సిఐ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కస్టమ్ మిల్లింగ్‌ను వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని, రైస్ మిల్లర్ల ద్వారా బియ్యం ఎఫ్‌సిఐకి అందజేయాలని అన్నారు, పౌర సరఫరాల శాఖ నుండి ఎఫ్‌సిఐకి పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో అక్కడ కేంద్ర ప్రభుత్వ అధికారులు పెద్ద మొత్తంలో బియ్యం కేటాయింపులు అడిగారని, అయితే డెలివరీలలో పనితీరు తక్కువగా ఉందని ఫిర్యాదు చేశారని వివరించారు. పౌర సరఫరాల సంస్థ జనవరి 31 నాటికి 7.83 లక్షల మెట్రిక్ టన్నుల వానాకాలం బియ్యం యాసంగి సీజన్‌కు 35 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరాలో ఆలస్యం జరుగకూడాదని అధికారులను ఆదేశించారు. దీని కోసం తెలంగాణ మిల్లర్లందరూ రాబోయే రోజులలో దాదాపు 42 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని డెలివరీ చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. రైతుల నుంచి వరి ధాన్యాన్ని సేకరించి మిల్లర్లకు అందించేందుకు పౌరసరఫరాల సంస్థ రుణాలు తీసుకున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ పెట్టుబడిని తిరిగి పొందడం అనేది మిల్లర్లు అవసరమైనంత నాణ్యతలో ఎఫ్‌సిఐకి బియ్యాన్ని పంపిణీ చేయడంపై ఆధారపడి ఉంటుందని ,జాప్యం జరిగితే కార్పొరేషన్‌కు పెద్ద ఎత్తున నష్టాన్ని కలిగిస్తుందని అన్నారు. గత 9-10 సంవత్సరాలలో రూ. 58,000 కోట్ల అప్పులు, రూ. 11,000 కోట్ల నష్టాల వలన సివిల్ సప్లైపై భారం పడిందని అన్నారు. ఆలస్యం చేయడం వలన అదనంగా దాదాపు రూ. 3,000 కోట్ల వార్షిక వడ్డీ భారం పడనుందని అన్నారు. సకాలంలో బియ్యం పంపిణీ చేయకుండా మిల్లర్లు పెద్దఎత్తున నిల్వలు ఉంచుకోవడం వల్ల లాభం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఎఫ్‌సీఐకి నిర్ణీత పరిమాణంలో సీఎంఆర్ బియ్యాన్ని పంపిణీ చేయడంలో జాప్యం చేయడం వల్ల భవిష్యత్తులో తెలంగాణకు కేటాయింపులపై తీవ్ర పరిణామాలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు. ఎఫ్‌సిఐకి సకాలంలో బియ్యం పంపిణీ చేసేందుకు విధానాలను మెరుగుపరచాలని, పక్రియను క్రమబద్ధీకరించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.జిల్లా కలెక్టర్లు, అధికారులకు విజ్ఞప్తి చేస్తూ, రైతులకు, రాష్ట్ర ఆర్థిక మరియు పౌర సరఫరాల కార్పొరేషన్ యొక్క భవిష్యత్తు కోసం బియ్యం పంపిణీకి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. లక్ష్యం గడువుకు 21 రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున, లక్ష్యాన్ని సాధించడానికి రోజు వారీ లక్ష్యాలను నిర్దేశిరచుకోవాలని ఆయన ప్రతిపాదించారు. దీనికి తోడు పీడీఎస్ బియ్యం నాణ్యత లోపించడంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రాలు కిలో రూ.39కి కొనుగోలు చేసిన బియ్యాన్ని రీసైకిల్ చేయడం లేదా ఇతర అవసరాలకు మళ్లించడం జరుగుతోందని ఆయన గుర్తించారు. పేదలను చేరుకోవడంలో ణిజ్యీకరణను నిరోధించడంలో దాని ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. అధిక ధరలకు ఎగుమతి చేసేందుకు మిల్లర్లు పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసి రీసైక్లింగ్ చేస్తున్నారనే వార్తలను ప్రస్తావించగా, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి కేసులను అత్యంత సీరియస్‌గా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో బియ్యం బస్తాకు 4-5 కిలోల తక్కువ బియ్యం అందుతున్నట్లు రేషన్ షాపు యజమానుల నుంచి వచ్చిన ఫిర్యాదును కూడా మంత్రి ప్రస్తావించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రేషన్ షాపుల యజమానులు ఎందుకు నష్టపోవాల్సి వస్తుందని, దీనిపై విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బియ్యం సరఫరా విషయంలో ప్రతి జిల్లాలో ఇప్పటి వరకు ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలు, సాధించిన విజయాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్, ఇతర అధికారులు, జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, తక్కువ కొనుగోళ్లు ఉన్న జిల్లాల్లోని కలెక్టర్లు ఎఫ్‌సీఐకి పంపిణీ చేసిన బియ్యం లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాపాలన లో వచ్చిన దరఖాస్తుల డాటా ఎంట్రీ లను ఆధార్, రేషన్ కార్డు లలోని సమాచారం ఆధారంగా నమోదు చేయడంలో జాగ్రత్త వహించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. ప్రజాపాలనలోని అభయహస్తం దారఖాస్తులన్నింటి డాటా ఎంట్రీని ఈ నెల 17 వ తేదీ లోగా పూర్తి చేయాలన్నారు. ప్రజాపాలన, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు, ముఖ్య కార్యదర్శులు సందీప్ కుమార్ సుల్తానియా, నవీన్ మిట్టల్, డీ.ఎస్. చౌహాన్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కేబుల్ టీవీ యాజమాన్యాల కోర్ కమిటీ ఎన్నిక

**- ప్రజా ప్రభుత్వానికి అభినందన కృతజ్ఞత సభ**

**- ముఖ్య అతిథులుగా కే.కోటేశ్వర్ రావు, - సిచ్.వి చలపతి రాజు, అనంచిన్ని వెంకటేశ్వరావు**





**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర కేబుల్ టీవీ యాజమాన్యాల ఆత్మీయ సమ్మేళనం నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రభుత్వానికి అభినందన, కృతజ్ఞత సభ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి సభాధ్యక్షతను ఎన్ 24 న్యూస్ టీవి మీడియా టుడే టీవీ అధినేత కే.కోటేశ్వర్ రావు (కే.కే.ఆర్) వహించారు.ముఖ్య అతిథులుగా న్యూస్ 9 టుడే అధినేత సిచ్.వి.చలపతి రాజు, ఏడబ్ల్యూజెఏ, ఎక్స్ క్లూజివ్ టివి అధినేత అనంచిన్ని వెంకటేశ్వరావు పాల్గొన్నారు. కేబుల్ టీవీ యాజమాన్యాల హక్కులు, పరిష్కారాల గురించి ఆహ్లాదకరమైన వాతావణంలో ప్రభుత్వంతో చర్చించి కోర్ కమిటీ ఎన్నిక జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతలును ప్రతి కేబుల్ టీవీ తీసుకుంటుందని, నూతన ప్రజాస్వామిక ప్రభుత్వానికి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని, ఇప్పటికైనా ప్రభుత్వంతో చర్చించి, ఒప్పించి ప్రభుత్వ ప్రకటనలు కేబుల్ టీవీ యాజమాన్యాలకు అందే విధంగా ఉండాలని కోర్ కమిటీ సమావేశం నిర్ణయం తీసుకుంటుందని సభ తీర్మానించింది. తెలంగాణలోని అన్ని ప్రెస్ క్లబ్ లలో జర్నలిస్టుల



సంక్షేమం కోసం పాటుపడే వారికి మాత్రమే అవకాశం కల్పించాలని,

కానీ చాలా ప్రాంతాల్లో అలా జరగడం లేదని, కొన్ని ప్రెస్ క్లబ్ లలో మద్యంతో విచ్చలవిడిగా జల్సాలు చేస్తూ జర్నలిస్టు వృత్తికి అవమానకరంగా ప్రవర్తిస్తున్నారని, దీనిని పూర్తిగా ఖండిస్తూ త్వరలో సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి చేపట్టే ఉద్యమానికి తమమ మద్దతు ఉంటుందని వారు తెలిపారు.

ప్రెస్ క్లబ్ కేవలం జర్నలిస్టుల సంక్షేమానికి, జర్నలిస్టులకు కోసమే పని చేయాలని, వారి మనోభావాలను దెబ్బ తినకుండా చూడాలని వారు సూచించారు. త్వరలో ఈ విషయాలపై తెలంగాణ జర్నలిస్టుల సమాజాన్ని ఏక తాటిపైకి తీసుకువస్తామని వారు తెలిపారు.

**కోర్ కమిటీ సభ్యులుగా..**

కే.కోటేశ్వర్ రావు, హెచ్.వి.చలపతి రాజు, అనంచిన్ని వెంకటేశ్వరావు, ఎం.రవి కుమార్, కృష్ణంరాజు, జితేందర్, దేవేందర్, రవీందర్, సాజితా సికిందర్, సిహెచ్. శ్రీనివాస్ రావు, బ్రహ్మం, గిరి, రవికుమార్ తదితరులు ఉన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588